కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 7 జనవరి 2024 16 పేజీలు

## నేషనల్ మెడలిస్టు విద్యార్థిని సన్మానించిన కలెక్టర్



16లో...



2 లో..

### రైతు బంధు సాయం

# నత్తనడకనే

- కర్షకులకు తప్పని ఎదురుచూపులు
- కనికరం చూపని పాలకులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అదును దాటి సీజన్ గడుస్తున్నా రైతు బంధు నిధులు జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ కర్షకులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కాగా రైతుబంధు సాయం నత్తకడక సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం ఎకరంలోపు రైతులకే ఆలస్యంగా నిధులు జమ అవుతున్నాయి.

### పకడ్బందీగా ఆపరేషన్ స్మైల్

# కార్యక్రమం చేపట్టాలి



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలలో అపరేషన్ స్మైల్ కార్యక్రమం పకడ్బందిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు. సమీకృత కార్యలయంలో ఆపరేష్మన్ స్మైల్ 10వ కార్యక్రమంపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్,విద్యశాఖ,వైద్యశాఖ, రెవెన్యూ, లేబర్, మహిళా శిశు సంక్షేమ అధికారుల సమన్వయంతో భిక్షటన చేస్తున్న పిల్లలను వీధి బాలలను పనిలో పిల్లలను గుర్తించాలని అన్నారు.

### కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా

# పక్కా కార్యచరణ అమలు

2లో...



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- తొలిమెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాలల్లో చదివే ప్రతి ప్రాథమిక విద్యార్థికీ కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా పక్కా కార్యచరణ అమలు చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ప్రమాణాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

### ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే

# సరి చేసుకోవచ్చు

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



2లో...

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జనవరి 1. 2024 నాటి ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందని, క్లైమ్స్, అభ్యంతరాలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శనివారం రోజున మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలతో కలిసి సమావేశం నిర్వహించారు.

# కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా పక్కా కార్యచరణ అమలు

మొదటి పేజి తురువాయి..

శనివారం జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తొలి మెట్టు, ఉన్నత, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఒక మంచి సమాజం, దేశం నిర్మాణం కావాలంటే అందులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదని, దీనిని ప్రతీ ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని, వారి విధులను పూర్తిగా చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు ప్రతీ రోజూ ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని, 10 నుంచి 15 మంది విద్యార్థులకు ఒక టీచర్‌ను ఇన్‌చార్జిగా నియమించి, వారు పరీక్షకు సన్నద్ధమయ్యే విధంగా చూడాలని అన్నారు. అనంతరం గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన పాఠశాలల్లో తీసుకున్న చర్యల గురించి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరించారు. అనంతరం కరాటే పోటీలలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం, జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన మంథని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత



పాఠశాలలో 9వ తరగతి చదివే ఆదిత్య తేజ అనే విద్యార్థిని కలెక్టర్ ప్రశంసించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సమగ్ర శిక్ష, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమ్‌కుమార్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం.షేక్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పకడ్బందీగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం చేపట్టాలి

మొదటి పేజి తురువాయి..

వారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చి కౌన్సిలింగ్ ఇప్పించడంతో పాటు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపైన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అదేశించారు.దివ్యాంగులకు సంబంధించిన అంశాలపై చర్చించిన కమిటి దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని సంక్షేమ శాఖ అధికారికి సూచించారు.దివ్యాంగులకు అందజేసిన పరికరాలను సంబందించిన ఏమైన రిపేరింగ్ ఉన్నట్టయితే టెక్నీషియన్స్‌ని పిలిపించాలని అన్నారు.దివ్యాంగులకు ఎవకు కించపరచకుండా,దివ్యాంగుల చట్టం పట్టిషంగా అమలయ్యేల అవగాహన కల్పించాలని,వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాన్స్ జెండర్లకు సంబందించిన అంశాలపై చర్చించిన కమిటి వారికి పునరవాసం ఐడి కార్డులను సంబంధించిన అంశాలపై త్వరిగతిన పూర్తి చేయాలని సఖి కేంద్రం నిర్వహకులకు సూచించారు.ఆసుపత్రులలో బ్యాంకులలో వయె వృద్ధులకు కోసం ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.సఖి కేంద్రనికి వచ్చిన బాధితులకు నాణ్యమైన సేవలు అందించాలని ఒత్తిడిలో ఉన్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మనోధైర్యాన్ని అందించాలని అన్నారు. ఐసిడిఎస్ ద్వారా గర్భిణిలకు బాలింతలకు అందుతున్న పోషకాహారాన్ని ప్రతి రోజు తనీఖి చేయాలని సిడిపివోలకు అదేశించారు.సెంటర్లను సూపర్‌వైజర్లు తప్పకుండా తనఖీ చేసి



నాణ్యమైన అహార పదార్థలను సమయానికి అందేలా చూడాలని అన్నారు.మహిలపై,లైంగిక వేధింపులు అరికట్టడానికి పని చేసే ప్రదేశంలో లైంగిక వేధింపులకు నివారణ గురించి ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటి ద్వారా సేకరించాలని అన్నారు.మహిళా సాధికారితకు పెద్ద పీట వేసేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమి,అదనపు ఎస్పి చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం,అంజయ్య, విద్యాదికారి రమేష్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి భాస్కర్, డిఎంహెచ్‌వో సుమాన్ మోహన్, బీసి శాఖ అధికారి మోహన్, లేబర్ అధికారి రఫీ, గంగయ్య అధికారులు పాల్గొన్నారు.

# రైతు బంధు సాయం నత్తనడకనే

మిగతా వారికి ఇంకా నిధులు అందకపోవడంతో వాటికోసం ఆశగానే అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరాకి రూ.15వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ ప్రస్తుతం గతంలో కెసిఆర్ సర్కార్ ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు ఏడాదికి రూ.10వేలు చొప్పున పంపిణి ప్రారంభించింది. యాసంగి పెట్టుబడి కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతులకు ఖాతాలో జమ చేస్తుంది. రైతుబంధు సాయం నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజు తమ సెల్ ఫోన్‌లలో మెసేజ్ చెక్ చేసుకుంటున్నారు. రైతు సాయం జమ కాకపోవడంతో కొంతమంది రైతులు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరగా రైతుబంధు సాయం జమ చేయాలని కోరుతున్నారు. పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి యాసంగి పంట సాగు చేసి రైతులు రైతుబంధు సాయం కోసం నిరీక్షిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే వానాకాలం నుంచి భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున డబ్బులు జమ చేయనున్నట్టు పేర్కొంది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తోంది. గత ప్రభుత్వం ఏడాదికి రెండు పంటలకు రూ.10వేలు పట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.5వేలు కలిపి ఇచ్చేందుకు నిర్ణయించింది. కాగా ప్రస్తుత మాత్రం పాత పద్ధతిలోనే రైతుబంధు సాయం పంపిణీకి కొత్త ప్రభుత్వం పచ్చ జెండా ఊపి వారం రోజులు గడిచిపోతున్న నేటికి ఎకరం దాటిన రైతులకు రైతుబంధు నిధులు బ్యాంకుల్లో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ పలువురు రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఏ రైతుకు ఎన్ని ఎకరాల వరకు ఏరోజు జమ చేస్తున్నారో స్పష్టత ఇచ్చే నాథుడే కరవడంతో బక్క తిక్కన బక్క రైతులు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హాయంలో రోజుకు ఎకరాం చొప్పున పెంచుతూ 15 రోజుల్లో రైతు బంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ జరుగుతుండేది. అది కూడా ఎన్ని ఎకరాలు ఉన్న అంత మొత్తంలో ఎకరానికి రూ.5వేల చొప్పున ప్రభుత్వం రైతు బందులను నిధులను సదరు రైతు ఖాతాలో జమ చేస్తుండేది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకు రైతు బంధు సాయం చేస్తుందో స్పష్టత లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. చేతిలో చిల్లి గవ్వ లేక సేద్యానికి కావాల్సిన పెట్టుబడుల కోసం గ్రామాల్లోని వ్యవసాయ రైతాంగం వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లాలుగా ఉన్నాయి. డిశంబర్ 11న రైతుబంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసి 25 రోజులు గడిచిపోతున్న ఎకరం లోపు భూములు కలిగిన రైతులకు రైతు బంధు సాయం నిధులు పూర్తిగా జమకు నోచుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

## విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెడితే చర్యలు

**వేద పాఠశాలలో ఎంఈఓ విచారణ**

**మానకొండూర్ ఎంఈఓ మధుసూదనాచారి**

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు ఫీజుల పేరుతో విద్యార్థులను మానసికంగా ఒత్తిడి చేస్తే చర్యలు తప్పవని మానకొండూర్ విద్యాధికారి మియాపురం మధుసూదనాచారి హెచ్చరించారు. శనివారం జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వేద పాఠశాలపై వేగురుపల్లి గ్రామానికి చెందిన యూకేజీ విద్యార్థిని తండ్రి ప్రతాప్ తన కూతుర్ని వేద పాఠశాలలో సకాలంలో స్కూల్ ఫీజు కట్టలేదని వ్యాన్‌లో ఎక్కించుకొని తన పాపను కొంత దూరం వెళ్లాక వ్యాన్‌లో నుండి దించేశారని జిల్లా అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల విద్యాధికారి మధుసూదనాచారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్ ఫీజుల విషయమై తల్లిదండ్రులతో మాత్రమే మాట్లాడాలని, విద్యార్థులను అడగవద్దని వేద పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్‌రెడ్డికి సూచించారు. ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు. వేద పాఠశాలపై విద్యార్థిని తండ్రి గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిగా చిన్నారి విద్యార్థిని పట్ల తప్పు జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ విచారణలో ఒప్పుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. పాఠశాలకు నోటీసులు జారీ చేశామని, విచారణ అనంతరం జిల్ల విద్యాధికారికి వివేధికను సమర్పించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఫీజు చెల్లించలేదని విద్యార్థులను బస్సుల్లో నుండి దించిన ప్రైవేట్ స్కూల్, డీఈఓకు చేసిన తల్లిదండ్రులు పత్రభాతవార్తలో వచ్చిన కథనానికి జిల్లా, మండల విద్య అధికారులను కదిలించి విచారణ చేపట్టినందుకు వార్త యజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వేదపాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



# ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే సరి చేసుకోవచ్చు

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా జనవరి 1, 2024 నాటి ముసాయిదా ఓటరు జాబితాలను పరిశీలించి క్లైమ్స్,అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 22 నాటికి సమర్పించవచ్చని అన్నారు.ఈనెల 20,21 తేదిలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు (క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని,ఫిబ్రవరి 2, 2024 నాటికి క్లైమ్స్,అభ్యంతరాలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఫిబ్రవరి 8, 2024 నాటికి తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఈ రోజు నాటికి జిల్లాలో కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల్లో 7,00,315 ఓటర్లు నమోదు కావడం జరిగిందని,ఇందులో 3,38,108 పురుషులు,3,62,175 మంది మహిళలు,30 మంది ఇతరుల పేర్లు నమోదు అయినట్లు తెలిపారు.224 సర్వీస్ ఓటర్లుగా నమోదు అయినట్లు తెలిపారు.జిల్లాలో కొత్తగా యువత ఓటర్లను కటాఫ్ తేదిలు అయిన జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1,అక్టోబర్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.జిల్లావ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలను బలోపేతం చేస్తామని తెలిపారు.అనంతరం డ్రాఫ్ రోల్ జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ అందజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,టిఎస్ దివాకర్,ఆర్డీవోలు నరసింహమూర్తి రాజేశ్వర్,కలెక్టర్ ఎన్నికల విభాగం తహశీల్దార్ హాకీం,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను అందించడమే లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు శనివారాం వేగురుపల్లి, వెల్ది, ఊటూర్, వన్నారం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఊటూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఎంపీపీ, గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని డిసెంబర్ 28నుండి జనవరి 6వరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మానకొండూర్ మండలంలో ప్రజాపాలనలో 22573దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పక్క అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన అబ్ధిదారులందరికీ పథకాలను అందిస్తామన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, రుద్రవరం లక్ష్మిసాయికుమార్, సంగీతఅభిలాష్, కవిత, ఎంపీటీసీలు గోపు మమతశ్రీనివాస్‌రెడ్డి, రుద్రవరం పద్మప్రభాకర్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, తాహసీల్దార్ రాజు, ఎంపీడీఓ రాజేశ్వర్‌రావు, ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సంపత్, రాకేష్, శ్రీనివాస్, ఏపీవో శ్రీనివాస్, నాయకులు ననుమాల బాబురావు, సునీల్‌గౌడ్, దాసరి శంకర్, సత్యనారాయణరెడ్డి అదికారులు పాల్గొన్నారు.

## వెల్ది పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (లక్ష్మిపూర్)జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి శనివారం తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆమె పరిశీలించారు. నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు డిఎంహెచ్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ రవీందర్, డాక్టర్ బియబాని, జీవన్‌రెడ్డి, జుబేర్, ఇజాజ్, మమత, శ్రీలత, స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఫోక్సో బాధితులకు సహాయం అందించాలి

## బాల కార్మికులను నిర్మూలించడమే లక్ష్యం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

సమాజంలో ఫోక్స్ బారిన పడిన బాధితులను గుర్తించి వారికి సహాయాన్ని అందించాలని సర్పంచ్ జక్కని శ్రీవాణి రవిందర్ అన్నారు. శనివారం మండలంలోని మహాత్మానగర్ గ్రామపంచాయతీ కార్యలయంలో ఐసీడిఎస్ ఆద్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ గ్రామంలో బిక్షాటన చేయు పిల్లల ను గుర్తించి బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠ శాలలో చేర్పించాలని అన్నారు. బాల కార్మికులు లేకుండా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమని ప్రతి ఒక్కరూ ఆ దిశగా పాటుప డాలని కోరారు. ముఖ్యంగా బాల్య వివాహాలను నిరోదించడం లో గ్రామ పంచాయతీ పాలకులు ఆయా శాఖల అధికారులు కీలక పాత్ర పోషించి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలని చట్టబద్ధమైన దత్తతను గుర్తించి ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పించడమే ఈ సమావేశం ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ అరవింద, సూపర్ వైజర్ శ్రీలత, అంగన్వాడి టీచర్లు కవిత, పద్మా, వార్డు మెంబరు దుర్గా ప్రసాద్, అశోక్, పిబ్బంది జవార్, ఉదయబాను తదితరులుపాల్గోన్నారు.

# ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకలలో భాగంగా శనివారం ఉదయం ఆలయ ఆవరణలో గణపతి పూజ, ద్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించగా, గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్పస్వామి, శ్రీదేవి భూదేవి విగ్రహాలను కోటిలింగాలలో గంగానది వద్ద పవిత్ర ఫల పంచామృతాలతో అరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ బొడిగె వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెంకటేశ్వర



మణికంఠ ఆలయం తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలలో బాగంగా శనివారం సాయంత్రం శోభయాత్ర నిర్వహించుబడునని ఆదివారం ఉదయం గణపతి హోమం మూల విరాట్‌కు అభిషేకం సాయంత్రం శ్రీ వెంకటేశ్వరశర్మ ఆద్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించబడునని పేర్కొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు అయ్యప్పస్వాములు భక్తులు ప్రజలు అదిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చరణ్, అలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవ అద్యక్షులు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, కమిటి సభ్యులు బొడిగె వెంకన్న, ఉసికె రాజశేఖర్ రెడ్డి, దండె సత్యానందం, పోరండ్ల భాస్కర్, పోతురాజు, మేడిమల్లేశం, ఎన్నం మునిందర్, పిట్టల మల్లేశం, సాయిచందు, సురేష్, బుర్ర కృష్ణ, కనకం సాగర్, ఉలుగొత్తుల రవి, మధుకర్, కొత్తూరు శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## మామిడాలపల్లి లో ఇసుక లారీలను అడ్డుకున్న ప్రజా ప్రతినిధులు

వీణవంక, ప్రభాత వార్త:

తమ గ్రామం నుండి ఇసుక లారీలు పోవడం వలన దుమ్ముతో పాటు రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అనేక సార్లు చెప్పినా ఇసుక రీచ్ గుత్తేదారులు పట్టించుకోవడం లేదని అగ్రహించిన సర్పంచ్, ఎంపిటిసి అభ్యర్థులు బండ కిషన్ రెడ్డి, మూల పుల్లారెడ్డి తో పాటు కొంత మంది లారీలను అడ్డుకున్న సంఘటన శుక్రవారం వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో జరిగింది. అదే గ్రామానికి మరో వర్గమైన వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, చంద్రరెడ్డిలు మనుషులు లారీల ప్రమాదంలో మరణించినప్పుడు ఆపనివారు లంచాల కోసం ఆపుతున్నారని వాగ్వాదానికి దిగడంతో సమాచారం అందుకున్న పోలీస్ వారికి నచ్చచెప్పి లారీలను పంపించారు. కాగా నల్లభీముని వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, కిషన్ రెడ్డి లు దుర్భాషలు ఆడారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## దరఖాస్తులు స్వీకరించిన తహశీల్ధార్ మాధవి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో ప్రజాపాలన చివరిరోజు మండల తహశీల్ధార్ మాధవి సర్పంచ్ రమేష్ తో కలిసి శనివారం ఉదయం ప్రజాపాలన ఐదు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శనివారం చివరి రోజు అని, సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు ఇవ్వని వారు మీ గ్రామాలలో దరఖాస్తు ఫారాలను సమర్పించాలని ప్రజలకు సూచించారు.

## అయోధ్యలోని శ్రీరాముని అక్షితలు ఇంటింటికి పంపిణీ..

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ట పట్టణంలోని గణేష్ నగర్, కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలో అయోధ్యలోని శ్రీరాముని అక్షితలు శనివారం బిజెపి నాయకులు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. గణేష్ నగర్ లోని సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, మాడిశెట్టి శ్రీకాంత్, ఎంసాని సమ్మయ్య, ఉమాకర్ రెడ్డి, పింగిళి శ్రీరామ్ రెడ్డి, అవిరినేని సంపత్ రావు, చంద సంతోష్, సర్ధార్ రవీందర్, రంగు ప్రశాంత్, శివ కుమార్, నివాస్, సాత్విక్, మంతెన శ్రీమన్నారాయణ, మహిళా భక్తులు మంగళహారతులతో రాముని పాటలతో పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం లో శనివారం జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు టిపిటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉన్నతి ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో విద్య నైపుణ్యాలను పెంపొందించాలని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాల కొరకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు ఎన్నో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని వాటి పరిష్కరానికి ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు. పిఆర్‌సి బకాయిలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, మూడు డిఏలు ఇప్పటికే పెండింగ్ లోనే ఉన్నాయని, కేంద్రం మళ్ళీ కొత్త డిఏ ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నదని, దీనితో 4 డిఏలు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తు చేశారు. విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కొనసాగించాలని, ఉన్న ఖాళీల భర్తీకి వెంటనే డిఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాఠశాలల్లో కొనసాగుతున్న ఉన్నతి కార్యక్రమం ఉపాధ్యాయులకు భారంగా, విద్యార్థులకు నిరూపయోగంగా పరీక్షల ఒత్తిడి నుండి దూరం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడిగూటి తిరుపతి, కొండపాక తిరుపతి, బాబాన్న, మర్రి అవినాష్, రామస్వామి పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## గడప గడపకు అయోధ్యరాముడి అక్షితలు...



తిమ్మాపూర్,ప్రబాత వార్త:

అయోద్య రామ జన్మభూమి నుండి వచ్చిన అకింతలు తిమ్మాపూర్ గ్రామంలో శోభా యాత్ర నిర్వహించి ప్రతి యొక్క హిందు బందువు ఇంటింటికి పంపిణి చేశారు. ఈ నెల 22 న అయోద్యలో శ్రీరాముని ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారీ, ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి, ఎడ్ల జోగిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఆల్ఫోర్స్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు బోగి, సంక్రాంతి, కనుమ పండగల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడున్న వారందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## ఆరు గ్యారంటీలపై అపోహాలద్దు



రామడుగు ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రజలు ఎలాంటి అపోహాలుపెట్టుకోవద్దని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పంచాయితీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల దరఖాస్తు ఫారాలను పంచాయితీ సిబ్బందితో కంప్యూటర్‌లో అప్లోడ్ చేయించారు. శనివారం పంచాయితీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల దరఖాస్తు ఫారాలను పంచాయితీ సిబ్బందితో కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడిటీచర్లు, కార్యదర్శి పాషా, తదితరులు పాల్గోన్నారు.

## 26 గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులు 17,268

వీణవంక, ప్రభాత వార్త:

ప్రజాపాలన కార్యక్రమం శనివారం ముగిసింది. కాగా 26 గ్రామాల నుండి అభయహస్తం, తెలుపు రేషన్ కోసం 17,268 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడివో కె. శ్రీనివాస్, తహశీల్ధార్ తిరుమల రావు వచ్చినట్లు శనివారం తెలిపారు.

## రాజుపేటలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో శనివారం అధికారులు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ లగిశెట్టి భూపతి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతీ ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లె సత్యంలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎఐఎఎస్ఎ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయిన దమ్మన్నపేట విద్యార్థి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



ఆల్ ఇండియా అగ్రికల్చర్ స్టూడెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట విద్యార్థి రామ్‌విలాస్ పాశ్వాన్ ఎన్నికయ్యారు. ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ఎన్నికను ప్రకటించారు. విస్లావత్ లోక్యానాయక్, సత్తవ్వల కుమారుడైన పాశ్వాన్ ఐసీఎఆర్ భారత వ్యవసాయ పరిశోధన విద్యాలయం న్యూఢిల్లీలో పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన స్టూడెంట్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి అన్ని రాష్ట్రాల విద్యార్థులు నుండి నామినేషన్లకై రిటర్నింగ్ అధికారులు వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానించారు. ఇందుకు గాను అన్ని రాష్ట్రాల నుండి 304 మంది విద్యార్థులు నామినేషన్ దాఖలు చేశారు. వారి యొక్క భవిష్యత్తు కార్యకలాపాలు మరియు వారి ఆలోచనలను పరిగణలోకి తీసుకొని నామినేషన్ రిటర్నింగ్ అధికారులు మంచి ప్రతిభ కనబర్చిన రాంవిలాస్‌ను ఎన్నుకున్నారు. మారుమూల గ్రామంలోని ఒక గిరిజన బిడ్డ ఎఐఎఎస్ఎ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికావడం పట్ల కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## దొంతరవేని శేఖర్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

*మల్యాల, ప్రభాత వార్త:*

ఆపదలో ఉన్న రోగికి అత్యవసరంగా అవసరమయ్యే రక్తాన్ని అందించేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మల్యాల ఎస్ఐ అశోక్ అన్నారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సమాజానికి ఉపయోగపడే విలువైన ఆరోగ్యపర అంశాలపై యువత స్పందించాలని, అందులో భాగంగా దొంతరవేణి శేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన 50 మంది యువకులకు కరీంనగర్ మెడికల్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉషారాణి, వెంకటేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## గడప గడపకు శ్రీరాములవారి అక్షింతలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణ మున్సిపల్ పరిధిలోని 24, 25, 32 వ వార్డుల్లో ఆయా బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్‌ల ఆధ్వర్య ంలో గడప గడపకు అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు స్థానిక పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ఇంచార్జీలు మాట్లాడుతూ ఈ నెల 22న శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆయోధ్య పట్టణంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా జరుగనుందన్నారు. ఆ రోజు ఈ అక్షింతలు చల్లుకోవాలని, శుభకార్యాలకు వాడుకోవాలని, అదే రోజు ఇంటింటికి కనీసం ఐదు దీపాలను వెలుగించాలని, మరో రోజు దీపావళి పండుగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, బీజేవైయం అధ్యక్షుడు కలాల సాయిచందు, నాయకులు గట్ల శివ, పల్లికొండ వెంకటేష్, నటరాజ్, వెంకటేష్, రాజేందర్, ఆంజనేయులు, భూమేష్, రవి, రాకేష్, టేకుల నరేష్, మాధురి, స్వప్న, విజయ, లత, రాధ, సుమశ్రీ, శంకుతల, కీర్తన, పద్మ, వర్షిక, శ్రీనివాస్, విజయ్, సురేష్, నాగరాజు, నవీన్, శ్రీకాంత్, నట్‌రాజ్, శేఖర్, సంతోష్, సత్తన్న, సందీప్, రాహుల్, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, బీజేపీ, బీజేవైయం నాయకులు, కార ్యకర్తలు, ప్రజలు, మహిళలు, భక్తులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి అధికారులు సహకరించాలి : జువ్వాడి

*కోరుట్ల, ప్రభాతవార్త*



కోరుట్ల పట్టణ అభివృద్ధికి అధికారులు సహకరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువా ్వడి కృష్ణారావు అన్నారు. పట్టణంలో 32వ వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలనలో పాల్గొని మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్‌రావు హయంలో జరిగిన అభివృద్ధి తప్ప కోరుట్లలో 10ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందని, ఇకనుండి అభివృద్ధి పరుగుపెడుతుందన్నారు. అనంతరం అదే వార్డులో ఇటీవల మ ఋతి చెందిన రుకనొద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు మ్యాకల నర్సయ్య, రిజాయ్, సంగ లింగం, మహేందర్‌రెడ్డి, మారుతి, అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసాయి ఆదాయం రూ. 5లక్షల 37వేలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీసాయి రామా దేవాలయంలో దేవాదాయ శాఖ పరిశీలకుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11గంటలకు ఆలయంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. అనూష సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో హుండీల ద్వారా రూ. 5లక్షల 37వేల 809లు ఆలయానికి ఆదాయంగా సమకూరింది. ఈ లెక్కింపులో అర్చకులు, దేవాదాయ పర్యవేక్షకులు ఆర్.రవికిణ్, సాయిబాబా సేవా భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరారు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని అయిలాపూర్ 1 బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బొడ గంగాధర్,గ్రామ కమిటి అధ్యక్షులు తమ్మెల్ల హన్మంతు, భారాస సీనియర్ నాయకులు గోపు సంధయ్యలను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జవ్వాడి నర్సింగరావు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జవ్వాడి నర్సింగరావు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజాం, ఎంపీటీసీ 2 చింతకుంట వనితసంజీవ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్లొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,కృష్ణారావు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన ఏలేటి జితేంధర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటంబ సభ్యులను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పరామర్శించారు. వారి వెంట కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా ఇంటింటా అందచేశారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తిశ్రద్ధలతో భజనలతో ఊరేగింపుగా అక్షింతలను వితరణగా ఇంటింటా అందచేశారు. పెద్ద ఎత్తున మహిళలు ఇంటింటా మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. మండల కేంద్రంలోని వివిధ సంఘాల ద్వారా అక్షింతలను అందచేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో అయోధ్య పూజిత అక్షింతలు ఊరేగింపుగా తరలివెళ్లి ఇంటింటా పంపిణీ చేశారు. పూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్‌కు చెందిన పలువురు సభ్యులతో పాటు పెద్ద ఎత్తున జై శ్రీరాం భక్తులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ సమాజ మార్గదర్శకులు

## జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :* సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్ అన్నారు. శనివారం జెడ్పి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌ల జిల్లా ప్రతినిధులు ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జెడ్పి చైర్మన్ దావ వసంతను కలిసి పుష్పగుచ్చంలు అందించి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ వయోవృద్ధులకు,పదవి విరమణ చెందిన ప్రభుత్వ పెన్షనర్లకు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు అందిస్తున్న సేవలను, తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు నిరాదరణకు గురిచేస్తున్న పిల్లలకు వారి కార్యాలయంలో కౌన్సిలింగ్ చేస్తూ తిరిగి తమ తల్లిదండ్రులను ఆ పిల్లలు అక్కున చేర్చుకోవడాన్ని, అనాథ వృద్ధులను అనాథ ఆశ్రమాల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలను అభినందించారు. పెన్షనర్స్‌కు సైతం వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటునివ్వడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌ల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎండి యాకూబ్, మున్సిపల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు, కోశాధికారి వెలుముల ప్రకాష్, సీనియర్ సిటిజెన్స్ పట్టణ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పి.సతీష్‌రాజు, ఉపాధ్యాక్షుడు ఎండి ఎక్బాల్, కోశాధికారి సింగం గంగాధర్, హన్మండ్లు, గంగారాం, పుత్రయ్య, సురేందర్, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జాతీయస్థాయి క్రీడా పోటీల్లో చైతన్య విద్యార్థుల ప్రభంజనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సొంతం చేసుకున్నారు. ఇటీవల కేరళ రాష్ట్రంలో జాతీయస్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులైన దీక్షిత్, హిమోక్షన్, కౌశిక్, పి.హర్షిత్ శివమణి, హిమేష్ చరణ్, టి.హర్షిత్, కాంస్య పతకాలు సాధించగా, కృష్ణ చైతన్య అనే విద్యార్థి యూత్ మెన్‌లో ఆడి రజిత పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే అయిన సంజీవ్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి ఆటల పోటీల వలన విద్యార్థులకు భవిష్యత్తులో పోటీతత్వము అలవడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సచిన్, డీన్ శ్రీనివాస్, సిబ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ, పాఠశాల పిటిలైన వంశీ కిషోర్, అజయ్, విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టివి బహుకరణ

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ధర్మపురికి చెందిన ఓ వైద్యుడు రూ.50 వేల విలువ గల స్మార్ట్ టివిని శనివారం బహుకరించారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ధర్మపురికి చెందిన ప్రముఖ హృద్రోగ వైద్యులు కస్తూరి శ్రీధర్, ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు చదువు విషయంలో ఏదైనా సాయం అందించాలని భావించారు. దాంతో స్మార్ట్ టివితో పాటు సౌండ్ సిస్టంను కొనుగోలు చేసి స్థానిక మంచినీటి ట్యాంక్ సమీపాన గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులు శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, చదువు విషయంలో ఏదైనా అవసరాలు ఉంటే, తనవంతుగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రావర్తి విజయలక్ష్మి, కస్తూరి శ్రీధర్, మిత్రబృంద సభ్యులు గుండి విష్ణుప్రసాద్, జక్కు రవిందర్, రావర్తి నర్సయ్య, దూస రాజేశ్వర్, పాత బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి భీమా చెక్కు పంపిణీ

*ధర్మపురి,ప్రభాతవార్త :* ధర్మపురికి చెందిన కటకం శ్రీనివాస్ అనే యువకుడు కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా మృతునికి గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతాలో ప్రమాద భీమా కలిగి ఉండడంతో మృతుని కుటుంబ సభ్యులకు రూ.1 లక్ష విలువ గల చెక్కును అందించారు. శ్రీనివాస్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించాడు. బ్యాంకు ఖాతాలో ప్రమాద భీమా కలిగి ఉండగా భీమా మొత్తాన్ని మృతుని భార్యకు గాయత్రి బ్యాంకు మేనేజర్ వొజ్జల మోహన్ మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మతో కలిసి అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలను సైతం అందిస్తున్నామని అన్నారు.



## ఆరు గ్యారెంటీలతో పాటూ సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*రాయికల్, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటూ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. నీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం అవకతవకలపై న్యాయ విచారణ చేపడుతామని, కేసీఆర్‌ను కాపాడేందుకు బీజేపీ సీబీఐ విచారణ చేపట్టాలంటోందన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం కోసం వచ్చే బడ్జెట్లో ప్రతిపాదనలు చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలంతా ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ పాలనలో అర్హత ఉండి పెన్షన్ లబ్ది పొందలేనివారు 25శాతం ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం ఆధారమైన రేషన్ కార్డులను ప్రక్రియనే కనుమరుగు చేశారన్నారు. గత ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ. 3లక్షలు పరిమితం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5లక్షలు మంజూరుకు సంకల్పించిం దన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభం

*మేడిపల్లి, ప్రభాతవార్త*

మండలంలోని వల్లంపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ నిధులు రూ. 6లక్షల నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గ్రామంలోని ప్రతి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఏనుగు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, సర్పంచ్ వెల్మ సమతనవీన్‌రెడ్డి, ఉప సర్పంచ్ భూమేష్, ఎంపీటీసీ నాయిని మమత, వార్డు సభ్యులు మల్లేశ్వరి, గంగారెడ్డి, మౌనిక, మహిళా సంఘాల సభ్యులు, వీఓలు, అంగన్‌వాడీలు, నాయకులు రాంరెడ్డి, రాజన్న, రాజేశ్వర్, కృష్ణారెడ్డి, దశరథం, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అందరూ సద్వినియోగం చేసుకోవాలి : జువ్వాడి నర్సింగరావు

*కోరుట్ల, ప్రభాతవార్త*

పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, ప్రజాపాలనను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని 30వ వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనతో ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రజాపాలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికార యంత్రంగానికి సహకారం అందించాలని కోరారు. పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, మహిళ అధ్యక్షురాలు కవిత, నాయకులు నర్సయ్య, రంజిత్‌కుమార్, వాసం అజయ్, ఎంబేరి నాగభూషణం, సంగ లింగం, రహీం, రత్నాకర్, దివాకర్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### చెదల సత్యనారాయణకు సూచించిన జీవన్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కాంగ్రెస్ చరిత్రలో వైఎస్సార్ పాలన సువర్ణ అధ్యాయమని అలాంటి వైఎస్సార్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం శుభపరిణామమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. డిల్లీలో ఈనెల 4న వైఎస్సార్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం జరిగింది. శనివారం జగిత్యాలకు చేరుకున్న వైఎస్సార్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభినందించారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ పాలన చరిత్రలో నిలిచిపోయిం దన్నారు. వైఎస్సార్ చేపట్టిన పథకాలు ఇతర పార్టీలు అమలు పరిచాయన్నారు. వైఎస్సార్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడం రెండు తెలుగు రాష్ట్రాల్లో శుభపరిణామమన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి వైఎస్సార్ శ్రేణులు కృషి చేయాలని జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తిరుపతిగౌడ్, గంగాధర్, జాడి ప్రేమ్‌సాగర్‌లు ఉన్నారు.

## తాజా మాజీ కౌన్సిలర్ల కలయిక

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని 45 వార్డులో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తాజా ,మాజీ కౌన్సిలర్లు కలుసు కున్నారు. జగిత్యాల పట్టణంలో శనివారం ఆరు గ్యారంటీ పథకాలు ఫారం ఇవ్వడం చివరి రోజు కావడంతో తాజా మాజీ కౌన్సిలర్‌లు అందరూ హాజరు అయ్యి ప్రజల నుండి ఫారంలు స్వీకరించారు. 1990 నుండి 1995 వరకు మాన్య గంగమ్మ గంగారాం. 1995 నుండి 2000 వరకు మ్యాన రమాదేవి, గంగాధర్, 2005 నుండి 2010 వరకు ఓల్లాల గంగాధర్, మధ్య కాలం తెలంగాణ ఉద్యమం...2014 నుండి 2019 వరకు పిప్పరి అనిత, శ్రీనివాస్. 2020 నుండి 2025 వరకు బొద్ల జగదీశ్వర్(రాజు). ఈ సందర్భంగా అందరూ కౌన్సిలర్స్ కలయికతో వార్డు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వేదమంత్రోచ్చరణాల మధ్య నారికేళ స్వామి అయ్యప్ప పడిపూజ



మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో వేదమంత్రోచ్చరణాల మధ్య నారికేళ స్వామి పడిపూజ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. అర్చకులు నారంబట్ల హరిప్రసాద్ 18సం.లుగా దీక్ష స్వీకరించి పడిపూజను ఏర్పాటు చేసుకుని గణపతి, సుబ్రహ్మణ్యం, గంట, గౌరి, నవగ్రహ,శంకు, దివ్యపదునెట్టంబడి పూజలు చేసి అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారికి అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం 18మెట్లు వెలిగించి నక్షత్ర హారతి ఇచ్చారు. స్వాముల భజన కీర్తనలు అలరించాయి. అనంతరం జగత్ గురు ఆదిశంకరాచార్యులు శ్రీశ్రీశ్రీవిద్యరణ్య విరూపాక్ష భారతి స్వామి హంపి పీఠాధిపతి, విధుమౌళి శర్మ, సంజయ్ శర్మ, నారంబట్ల భరత్‌వాజశర్మ నారికేళం ఇచ్చి గురుపాదేశం చేశారు. స్వామియేశరణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప...స్వామి శరణం అయ్యప్ప అంటూ వేట తుల్లి ఆడారు. అనంతరం భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు గురుస్వామి హరిశర్మను పూలమాలలతో ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, దొమ్మటి ప్రవీణ్, రమేష్, అంకతి భరత్‌కుమార్, బండారి మారుతి, అలయ కమిటి అధ్యక్షుడు కోట బుచ్చి గంగాధర్, చింతల నారాయణ, కున గోవర్ధన్, చౌడల సంజీవ్, అనంతుల రమేష్, బండారి కార్తీక్, గుజ్జె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# బిక్షాటన చేస్తూ ఆటోడ్రైవర్ల వినూత్న నిరసన



మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

పట్టణంలోని పాతబస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు తెలంగాణ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ ర్యంలో జిల్లా అధ్యక్షుడు శివలాల్ నాయక్ రంగు, జనరల్ సెక్రటరి శివలాల్ నాయక్‌ల సమక్షంలో మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం సంఘాల ఆటో డ్రైవర్లు బస్టాండ్‌లో, రోడ్లమీద వినూత్నంగా శనివారం బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు రవాణా సౌకర్యం కల్పించడంతో ఆటో, టాటా, మ్యాజిక్, ట్రాలీ బండ్ల డ్రైవర్ల బతుకులు ఎంతో దీనంగా రోడ్ల మీదకి కుటుంబాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబం గడవడం కష్టంగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం అర్థం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డి డ్రైవర్ల మీద దయచూపి ఆర్థిక లబ్ది పొందే పథకం చేపట్టాలని నెల నెలా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగు సంపత్‌గౌడ్, యమగణేష్, రామయ్య, గంగాధర్, శంకర్, గట్టయ్య, గణేష్, సంతోష్, రాజు, వసంత కుమార్, గంగాధర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తుల పట్టివేత

**-550గ్రాముల గంజాయి స్వాధీనం**

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

పట్టణంలోని వెంకట్రావుపేట్ శివారులో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. శనివారం మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో వాహన తనిఖీల్లో భాగంగా పట్టణ శివారులో ఇద్దరు అనుమానిత యువకులు మెట్‌పల్లికి చెందిన గొల్కొండ హరీష్, గాండ్ల సాయి నితిన్‌లను పట్టుకుని వారిని తనిఖీ చేయగా వారి వద్ద 550గ్రా.గంజాయి (సుమారు 20వేల విలువ) నుండి లభించగా, ఒక మోటార్ సైకిల్‌ను, అట్టి వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా గంజాయిని నిర్మల్ నుండి మెట్‌పల్లికి తీసుకోస్తుండగా వారిని పట్టుకుని తహసీల్దార్ శేఖర్ సమక్షంలో పంచానామా నిర్వహించారు. ఇట్టి తనిఖీల్లో ఎఎస్సై ప్రకాష్, పోలీస్ సిబ్బంది జలంధర్, సునీల్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు



మెట్‌పల్లి – ప్రభాతవార్త :

కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో పట్టణంలోని బిజెపి, బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు 15,24,25,26వ వార్డుల కౌన్సిలర్లు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి, కౌన్సిలర్‌లు మర్రి సహదేవ్, పిప్పెర లలితరాజేష్, చెర్లపల్లి లక్ష్మిరాజేశ్వర్‌గౌడ్, జక్కని సుజాత కుందన్, కో ఆప్షన్ మార్గం గంగాధర్, కేసుల సురేంధర్, మురళిలకు జువ్వాడి కండువ కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞాపాట పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలలో మండలంలోని తొమ్మిది పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా మోడల్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్ఎస్ గోధూర్ నిలిచిందన్నారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవంతో పాటు ప్రతి విద్యార్థికి సర్టిఫికేట్స్ అందజేశారు. అంతకుముందు కళాశాలలో విద్యార్థుల నృత్యాలు అహుతులను అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, వర్షకొండ హెచ్ఎం రాజేంధర్, ఉపాధ్యాయులు ఆశోక్, రమేష్, శివ, కళ్యాణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

పౌష్టికాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ ఇబ్రహీంపట్నం సూపర్ వైజర్ ప్రతిభ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఏడవ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సూపర్‌వైజర్ ప్రతిభ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా ఒక్క పూట భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తమ పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన బాలామృతం తప్పనిసరిగా తినిపించాలని, ప్రతినెల పిల్లల యొక్క బరువు తీయించాలని తెలిపారు. అనంతరం బాలామృతం గురించి గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు రాధ, వివోలు ప్రవళిక, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానంను దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా డా.కల్వకుంట్ల సంజయ్ తిరుమల తిరుపతి దేవస్థానంను కుటుంబ సమేతంగా శనివారం సందరి ్శంచి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసిలు

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి ఎంపిటిసి, జగిత్యాల జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు గుండాల నగేష్, పెద్దాపూర్ ఎంపిటిసి మండల ఎంపిటిసిల ఫోరం ఉపాధ్యక్షుడు గుండాల నగేష్‌లు శనివారం మెట్‌పల్లి జడ్పిటిసి కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి రాధల ఆధ్వర్యంలో కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు జువ్వాడి వారికి కాంగ్రెస్ కండువ కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ అమలు చేసిన ఆరు గ్యారంటీలు అర్హత ఉన్నా ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చిన 48గం.ల లోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికి పథకాలు అందజేస్తామన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నెక్కొండ, జనవరి 6, ప్రభాతవార్త

పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి భవిష్య త్తులో ఉన్నత చదువుల వైపు విద్యార్థులు ముందడుగు వేయాలని సూరిపల్లి గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్ అన్నారు. శనివారం సూరిపల్లి జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ అధ్య క్షతన జరిగింది. రాభోపే పదవ తరగతి ఫైనల్ పరీక్షల్లో ఏ విధంగా ఎకు ్కవ మార్కులు తెచ్చుకోవాలో, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రదా నోపాధ్యాయులు, ఉపా ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, జోగయ్య,

# ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

**ఓపిఎస్ విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని**

**ఎమ్మెల్సీకి ఎస్టీయు నాయకుల వినతి**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం ఎస్టీయు నాయకులు బైరం హరి కిరణ్,మచ్చ శంకర్,రవీంధర్ తదితరులతో కలిసి క్యాలెండర్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు.స్థానికత ఆధారంగా ఏర్పడిన తెలంగాణలో స్థానికత కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ భోధకులను పూర్తిస్థాయిలో భర్తీచేస్తే విద్య అందుతుంది.తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయ,ఉద్యోగులు కీలకపాత్ర పోషించారు.దశాబ్దకాలంలో తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చారు.కేజీ టు పిజి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారు.క్రమబద్దీకరణ పాఠశాలలు మూసి వేసేందుకు ఉపయోగించారు.నిరుపేద వర్గాలకు గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలకు పంపాల్సి వస్తోందన్నారు.బోధన సిబ్బంది నియమించి,ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు.మెగా డీ ఎస్సీ నిర్వహించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు.బోధనలో ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయంగా విద్యా వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాల్సి న అవసరం ఉంది.పదోన్నతి నిరంతర ప్రక్రియ.ఎంఈఓలు డీఈ ఓలు లేక విద్య వ్యవస్థ అదనపు బాధ్యతలతో కొనసాగుతోంది.కేరళలో ఉద్యోగుల విరమణ సమయానికి ఉద్యోగాలు భర్తీ చేస్తోంది.ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయడం నా బాధ్యత అని అన్నారు.317 జీఓపై శాసనమండలిలో చర్చకు లేవనెత్తినట్లు గుర్తుచేశారు.ఉమ్మడి జిల్లా ఒక జోన్‌గా గుర్తించాలని సూచించానని అన్నారు.ఉద్యోగులకు ఓపిఎస్ విధానం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.పదోన్నతి ఖాళీలు భర్తీకి పూర్తి బాధ్యత వహిస్తానన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరణ

నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త

పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయశాఖ నల్లబెల్లి మండలం ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్ చేతుల మీదుగా 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి సమాజంలోని సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అనంతరం ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆ సంఘం మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి కూస రాజేందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పోలోజు బిక్షపతి, గౌని చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నాగరాజు, లాద్య, శ్రీనివాస్, క్రిష్ణ జి ల్లా



## యూనియన్ బ్యాంకు సేవలు సద్వినియోగ పర్చుకోవాలి

నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త

యూనియన్ బ్యాంకు సేవలను మండల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని జన్ను శ్యామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం బ్యాంకు కార్యాలయం ఆవరణంలో రికరింగ్ డిపాజిట్లు, బ్యాంకులో లభించే బీమా సదుపాయాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఖాతారుల ద్వారా బ్యాంకు సేవలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించడంతో పాటు అవగాహన కల్పించారు. బ్యాంకులో బంగారు ఆభరణాలు తనకా పెట్టినట్లయితే అతి తక్కువ వడ్డీతో రుణం తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫిక్స్‌డు డిపాజిట్లు డిపాజిట్లు, డిపాజిట్లకు సంబంధించిన బాండ్ పేపర్లపై సైతం రుణాలు పొందే అవకాశం బ్యాంకు కల్పించదన్నారు. సకాలంలో బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించి అతి తక్కువ వడ్డీతో రుణాలు పొందే సదుపాయాన్ని సద్వినయోగ పర్చుకోవాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి.రంజిత్‌కుమార్, సిబ్బంది, రామకృష్ణ, నవీన్‌కుమార్‌రెడ్డి, లక్ష్మణ్, రమేష్, స్థానిక బ్యాంకు ఖాతాదారులు ఎర్రల్ల మొగిళి, సుకుమార్, బొజ్జ ధర్మరాజు, సుధాకర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొనసాగిన ప్రజాపాలన కార్యక్రమం

**దరఖాస్తుల స్వీకరణలో యువత సేవలు**



నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త

మండలంలోని గుండ్లప హాడ్, బుచ్చిరెడ్డిపల్లి, నల్లబెల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ అభయహస్తం ఆరు గ్యారంటీల అమలుకు సంబందించిన ప్రజాపాలన కార్యక్రమం శనివారం చివరి రోజు అట్టహాసంగా కొనసాగింది. మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమం కొనసాగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్ గ్రామస్తుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఒకేసారి నల్లబెల్లి గ్రామస్తులు ప్రజా పాలన కార్యక్రమానికి పోటెత్తడంతో స్థానిక యువత కలుగజేసుకొని గ్రామస్తులకు దరఖాస్తులను నింపడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అంది చారు. అనంతరం అధికారులతో సమానంగా యువత సేవలు అందించడంతో గ్రామ స్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు యువత,పాల్గొన్నారు.

**గుండ్లపహాడ్‌లో....**

గుండ్లపహాడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ కద్దూరి కట్టయ్య అధ్యక్షతన శనివారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ రాజేష్ గ్రామస్తుల నుండి తంగా మండలం లోని దరఖాస్తుల చివరిరోజు సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమం అట్టహాసంగా ముగిసింది. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## సర్వాపురం 4వ వార్డులో శ్రీరాముల వారి అక్షింతల వితరణ కార్యక్రమం



నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీరామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా శ్రీరాముల వారి అక్షింతలు ప్రతి ఒక్కరికి చేరాలనే ఉద్దేశంతో శ్రీరామమందిర ట్రస్ట్ వారిచే నర్సంపేట నియోజకవర్గం సర్వాపురం 4వ వార్డులో నిర్వహిస్తున్న అక్షింతల వితరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీరాముల వారి పవిత్ర అక్షింతలను ఇంటింటికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు, పాల్గొని విజయవంతం చేశారు.

## ఎంపి సీతక్కను కలిసిన ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి



నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను ములుగు క్యాంపు కార్యాలయంలో ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క బిక్షపతి, రాష్ట్ర నాయకులు జమ్మాల నారాజు, యూత్ నాయకులు, రంజిత్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమం



నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త

పట్టణంలోని 23వ వార్డు అంగన్‌వాడి సెంటర్ నందు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి 23వ వార్డు ఇంచార్జి మాదాసి రవిల ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎం.అశోక్, శ్రీధర్, ఏఈ ఎలక్ట్రిసిటీ లింగయయ, ఎన్‌పిడీసిఎల్ మౌనిక, 23వ వార్డు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, శానిటేషన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల సామార్థ్యం పెంపొందించాలి

దుగ్గొండి, జనవరి 6, ప్రభాతవార్త

విద్యార్థుల సామార్థ్యం పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యా యుడు ఎలుగొండ రామ స్వామి అన్నారు. మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణితంపై ఉపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు సులభతరంగా గణితం బోధించి విద్యార్థులకు మెలుకువలను పాటించే విధంగా చేయాలన్నారు. లెక్కలతో ఏ పనినైనా సాధించ వచ్చన్నారు. గణితం అంటే భయము వద్దన్నారు. అనంతరం ఉపాధ్యా యులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎ అజీజ్, నరహరి తిరుపతిరెడ్డి, నాగేశ్వరచారి, కుమారస్వామి, కనుకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌కు అయోధ్య అక్షింతలు అందజేత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశవ్యాప్తంగా జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా అక్షింతలు అందజేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో పాటు పలువురు అధికారులకు అందజేశారు.అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశవ్యాప్తంగా జన సంపర్క అభియాన్ పేరిట కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే.అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను దేశంలోని ఇంటింటికి చేర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలో గత ఒకటవ తేది నుండి ప్రారంభించి,ఈనెల 15 వరకు ఇంటింటికి అక్షింతలు అందచేసే కార్యక్రమం చేపట్టారు.అక్షింతలు అందజేస్తూ ,22న అయోధ్యలో శ్రీ రామచంద్రుడి విగ్రహప్రతిష్ట,ఆ రోజున ఇంటింటా దీపాలు వెలిగించి,ప్రత్యక్ష ప్రసార వీక్షణం తదితర అంశాలపై వివరిస్తున్నారు.ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో డా.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో అక్షింతలకు పూజలు నిర్వహించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో పాటుగా ఎస్సీ కార్పొరేషన్ ఈడి కుందారపు లక్ష్మినారాయణ,జెడ్పి సిఈవో రఘువరన్, దంపతులకు,ధరూర్ గ్రామంలోన్యాయవాది అశోక్ తదితరులకు అక్షింతలు అందజేశారు.ఈ సందర్బంగా అక్షింతల పంపిణీ కార్యక్రమం ప్రతినిధులు డా.భీమనాతిని శంకర్,జిడిగె పురుషోత్తం,న్యాయవాది ఎస్‌పి సుబ్రహ్మణ్యం, అశోక్‌రావు, సిరిసిల్ల శ్రీనివాస్, సంపూర్ణ చారి, తౌటు రాంచంద్రంలు ఉన్నారు. అక్షింతలు అందజేసే కార్యక్రమం,22న ఇంటింటా చేయాల్సిన కార్యక్రమం గురించి వారికి వివరించారు.ఈనెల 15 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.రాముడి అక్షింతలతో పాటు చిత్రపటం,మందిరం నమూనా కరపత్రాన్ని ఇంటింటికి అందిస్తున్నట్లు వివరించారు.



# భద్రతతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

**- సింగరేణి ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు**


**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో పూర్తి స్థాయిలో యంత్రాలను వినియోగించుకొని, భద్రతతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు. శనివారం ఓసిపి 1 బిఈఎంఎల్ కంపెనీకి చెందిన 60 టన్నుల సామర్థ్యం గల 2కోట్ల 80లక్షల విలువ చేసే 05 నూతన డంపర్ యంత్రాలను, 40లక్షల విలువజేసే నూతన ఒక డీజిల్ బోజార్‌ను జిఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేసేందుకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ డైరెక్టర్లు, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పకుండా పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణిలోనే ఓసిపి 1 ముందుంటుందని, మున్ముందు కూడా ఇలానే కొనసాగాలని అన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, బేస్ వర్క్‌షాప్ ఇన్‌చార్జి జివి.సత్య నారాయణ, ఇన్‌ఛార్జి మేనేజర్ కోటయ్య, బిఈఎంఎల్, డిజిఎం సతీష్‌లతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులున్నారు.



# మాట ఇచ్చిన ప్రకారమే వరద కాలువ నీటిని విడుదల చేశాం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మల్యాల, ప్రభాత వార్త:** చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని మల్యాల, గంగాధర, రామడుగు, బోయినపల్లి మండలాల రైతులకు యాసంగిలో పంటలకు సాగునీరు అందించేందుకు ఈనెల 6న వరద కాలువ నీటిని విడుదల చేస్తామని మూడు రోజుల క్రితమే చెప్పిన విధంగానే ఇచ్చిన మాటను నిలుపుకొని కాల్వకు నీటి విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం ఆయన మల్యాల మండలం రాంపూర్ పంప్ హౌస్ వద్ద అధికారులతో కలిసి నీటి విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గంలో గత ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకోలేదని, తాను ప్రతిపక్షంగా ఉన్నప్పుడు కూడా వరద కాలువ పై ఆధారపడ్డ రైతాంగం కు మద్దతుగా ఎన్నో ఆందోళన చేసిన దరిమిలా విడుదల చేశారని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి వెన్నంటి ఉంటుందని, గుంట సాగు భూమి కూడా నష్టపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈరోజు నీటిని విడుదల చేస్తామని ప్రకటించినప్పటికి కూడా గత ఎమ్మెల్యే మొసలి కన్నీరు కారుస్తూ ప్రకటనలు చేయడం హాంతకుడే వర్ధంతి చేసినట్టు ఉందన్నారు. వరద కాలువపై ఆధారపడ్డ రైతాంగానికి గతంలోనే తాను అండగా నిలివానని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందని రైతాంగం ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్, సతీష్ రెడ్డి, తిరుపతి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



# మడకలో వికాసి భారత్ సంకల్ప యాత్ర

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం మడక గ్రామంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల కార్యక్రమంలో వికాసి భరత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామంలోని గ్రామపంచాయతీల వద్ద ప్రచార రథంలోని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వీడియోను గ్రామస్థులు తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్‌సి మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి హాజరై మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో 100 శాతం మరుగుదొడ్లు పూర్తి అయ్యాయని అన్నారు. కిసాన్ నిధి ద్వారా రైతులకు సంవత్సరానికి 6000 అందిస్తున్నారని, అదే విషయంగా ఉజ్వల గ్యాస్ ద్వారా సబ్సిడీ అందిస్తున్నారని, తపాలా కార్యాలయం మహిళలు 10 సంవత్సరాల పిల్లలకు నెలకు 1000 డిపాజిట్ చేయడం వలన పిల్లలకు 21 సంవత్సరాల వరకు అందిస్తారని అన్నారు. మోడీ ప్రతి పేదవారికి ఉజ్వల గ్యాస్ పథకంలో ఉన్న ప్రతి వారికి సబ్సిడీ అందిస్తున్నారని ఉపాధి హామీ పథకం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వారు చేసిన పనికి వేతనం ఈ నెల నుండి వారి ఖాతాలో జమ అవుతుంది ఇంకా మరెన్నో పథకాలు అమలు చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సురేందర్, ఎంపిటిసి నోముల పద్మావతి, ఆవుల ముత్తయ్య, డాక్టర్ పద్మావతి, ఏఎన్ఎం అనసూర్య, ఏఎన్ఎం శ్రీలత, అంగన్‌వాడీ టీచర్ మాధవి లత, ఆశ వర్కర్ సుజాత, రజిత, ఆరోగ్య మిత్ర శైలజ, బిజెపి మండల ఉపాధ్యక్షులు సతీష్, నరసింహ చారి, నోముల వెంకట్ రెడ్డి, కొంపల్లి ఓం ప్రకాష్, పంచాయితీ సిబ్బంది, గోశిక తిరుపతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ అథ్లెటిక్స్ పోటీలలో
# బంగారు పతకాలు సాధించిన ప్రభు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** హైదరాబాద్ లోని జింకానా గ్రౌండ్ లో శనివారం జరిగిన మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) 45 సంవత్సరాల విభాగంలో హైమర్ త్రో లో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించాడు. మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మోహన్ రావు చేతుల మీదుగా బంగారు, వెండి పతకాలు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన వారందరూ ఫిబ్రవరి 13 నుండి 17 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరిగే జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు పాల్గొననున్నారు. వీరి గెలుపు పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు మడిపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



# గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్‌లో గ్రూప్స్ 1, 2, 3, 4 శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం 5లక్షల లోపు ఉన్న డిగ్రీ ఉత్తీర్ణులైన పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగులు జనవరి 8 నుంచి 20 వరకు ఆన్‌లైన్ ద్వారా ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 0878-2268686లో గానీ, బిసి స్టడీ సర్కిల్‌నూతన భవనం, కరీంనగర్ కార్యాలయంలో ఆఫీసు వేళల్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# 8న కలెక్టరేట్, రామగుండం మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజావాణి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 8న సోమవారం జిల్లా కలెక్టరేట్‌తోపాటు రామగుండం మున్సిపల్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో అదనపు కలెక్టర్ పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో హాజరవ్వాలని, తమ కార్యాలయంలోని రెండవ శ్రేణి అధికారులను రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పంపాలని, జనవరి 8న ఉదయం 10గంటల నుంచి ప్రజావాణిలో అధికారులు అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించినకలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ యూనియన్ టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారిని సి.శ్రీమాల, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ వైద్యాధికారి
# ఎంఎల్‌హెచ్‌పి పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ ఆరోగ్య మిషన్ పథకం ద్వారా జిల్లాలోని పల్లె దవఖానాలలో ఖాళీగా ఉన్న 3ఎంఎల్‌హెచ్‌పి పోస్టులకు, బస్తీ దవఖానాలలో ఖాళీగా ఉన్న 2 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఈ నెల 12న ఉదయం 10గంటలకు డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి పోస్టులకు ఎంబిబిఎస్, బిఎఎంఎస్, బీఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం (బ్రిడ్జ్‌కోర్సు)తో పూర్తి చేసిన వారు, బస్తీ దవఖానా మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కేవలం ఎంబిబిఎస్ పూర్తి అయిన వారు మాత్రమే అర్హులని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, సంబంధిత కౌన్సిల్ రిజిష్ట్రేషన్, కులం సర్టిఫికేట్, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్స్‌తో కూడిన ఒక సెట్ జిరాక్స్, ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

# అల్ఫోర్స్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో చాలా ఆకర్షణీయంగా పల్లె వాతావరణం కళ్లకు కట్టేవిధంగా చాలా చక్కగా ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ ముందస్తు మకరసంక్రాంతి మహోత్సవంకు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విచ్చేసారు. ముందుగా వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాగణపతి, శ్రీ గౌరీమాత విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి పూజా కైంకర్యాన్ని నిర్వహించి వేడుకలను శాస్త్రోంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండులలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని, పండుగ వైభవం చాలా గొప్పనైనదని తెలిపారు. సంక్రాంతి పండుగ పల్లెలో చాలా గొప్పగా సంస్కృతి సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని వైభవోపేతంగా ఆకాశమే హద్దుగా అన్నట్టుగా సోదరభావంతో, ప్రేమ ఆప్యాయతలతో చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని చెప్పారు. విదేశాలలో సైతం ఈ పండుగకు చాలా ప్రాచుర్యం ఉన్నదని, మన దేశంలో అవలంభించే పండుగ విధివిధానాలను ఎటువంటి లోటులేకుండా అమలు పర్చి పండుగ వైభవాన్ని ఘనంగా నిర్వర్తిస్తారని చెప్పారు. మకర సంక్రాంతి కంటే ముందు, తర్వాత వచ్చే రోజులుగా పరిగణించబడు భోగి, కనుమ ప్రత్యేకత చాలా ఉన్నదని, ఈ పండుగలే సంక్రాంతి పండుగను పరిపూర్ణంగా చేస్తుందని చెప్పారు. సమాజంలో నెలకొన్న దుష్టశఖ్తులను ప్రారద్రోలడానికై, భోగభాగ్యాలు సిద్ధించడానికై భోగి పండుగ రోజున ప్రత్యేక పూజలు చేస్తామని, భోగి మంటలతో చెడును ప్రారదోలి మంచిని ఆహ్వానిస్తు జీవితం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారని చెప్పారు. కనుమ పండుగ రోజు ఆడపడచులు ఒకరిఒకరు నోములను పంచుకొని పసుపు బొట్టు తీసుకొని వాయినాలను ఇచ్చిపుచ్చుకోవడం సంస్కృతి సాంప్రదాయానికి ఒక గొప్ప నిదర్శనమని గుర్తు చేస్తూ ఈ పండుగ ద్వారా మహిళలకు అష్టఐశ్వర్యాలతో పాటు ఆయూరారోగ్యాలు సిద్ధిస్తాయని చెప్పారు. ఈ పండుగను ప్రతి ఒకరు చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని విశిష్టతను వ్యాపింపచేస్తారని చెప్పారు. వేడుకలలో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కొత్తకొండ జాతర, మకర జ్యోతి దర్శనం, బొమ్మలు, పిండివంటలు, శ్రీగోదాదేవి కళ్యాణం, రైతు, పంట పోలాలు, సోదిచెప్పడం, పిట్టలదొర విన్యాసాలు, బొమ్మల కొలువు, బసవన్న చేష్టలు, కోడిపందెం చాలా అలరించాయి. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయ, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపుచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవతి, ఆర్విన్‌ట్రీల విజ్ఞాన విహారం




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** విద్యార్థులలో సృజనాత్మకమైన ఆలోచనలను వెలికితీసేందుకు, అనుభవం వల్ల అనేక విషయాలను నేర్చుకోవడానికి విజ్ఞాన యాత్రలు తోడ్పడతాయి. నేటి విద్యావిధానానికి ఎంతో ముఖ్యమైనవి విహార యాత్రలు, ఇందుకోసం స్థానిక భగత్ నగర్‌లోని భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాలలు నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం హైదరాబాద్‌లోని రామోజిఫిల్మిసిటిని సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి అందమైన ఫౌంటేన్‌లను, వివిధ రకాలైన ప్రదర్శలను విద్యార్థులు రెట్టింపైన ఉత్సాహంతో అనేక ముఖ్యమైన ప్రాంతాలను వాటి విశిష్టతలను తెలుసుకొని అపార జ్ఞానాన్ని సముపార్జించారని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. ఈ యాత్రలో రామోజిఫిల్మిసిటిలోని బట్టర్‌ఫ్లై పార్క్, బోన్‌సాయి చెట్లు, వివిధ రకాలైన అందమైన పక్షుల గురించిన అనేక విషయాలు తెలుసుకున్నారు. బహుబలి సెట్టు కూడా ఎంతగానో ఆకట్టుకుందని విద్యార్థులు తెలిపారు. అంతేకాకుండా టెక్నాలజికి సంబంధధించిన విషయాలలో ఫిల్మిసిటిలో ఉన్నటువంటి మార్స్ యాత్ర ఎంతగానో ఆకట్టుకుంది, పార్కులో ఉన్నటువంటి వివిధరకాలైన సాహసకృత్యాలను కూడా అనందోత్సాహాలతో అనుభవించి పిల్లల్లో ఉన్నటువంటి భయాలు తొలగి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకున్నారని పాఠశాలల చైర్మెన్ రమణరావు తెలిపారు. విద్యార్థులు యాత్రను ఎంతో ఆహ్లాదకరంగా గడిపారని, ఎన్నో ముఖ్య విషయాలను నేర్చుకున్నారని పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి తెలిపారు. ఇలాంటి యాత్రలను ఏర్పాటు చేసి, ఎలాంటి అసౌకర్యానికి తావులేకుండా సకల సౌకర్యాలను కల్పించే ఏ సిబ్బంది లేకుండా క్షేమంగా తీసుకువచ్చి, ఎన్నో విషయాలను నేర్పినటువంటి పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్లుబెల్స్ స్కూల్‌లో యులో టీక్కీ క్లౌడ్ ఈవెంట్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర బ్లూబెల్స్ హై స్కూల్‌లో శనివారం యులో టేక్కీ కోడింగ్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ జంగా సునీత మనోహర్ రెడ్డి తెలిపారు. స్కూల్ ఆవరణలో కంప్యూటర్‌కి సంబంధించిన అనేక నమూనాలు, చార్టులు, బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పదవ డివిజన్ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ కుమార్, కరీంనగర్ క్వాలిటీ కోఆర్డినేటర్ ఎస్ఎస్ఏ అశోక్ రెడ్డి, కరీంనగర్ ఎంఈఓ మధుసూదనా చారి, కరీంనగర్ సైన్స్ ఆఫీసర్ సిహెచ్.జైపాల్ రెడ్డి, చైర్మన్ ఎక్స్ప్రెస్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనివాస్, డిస్టిక్ ఫిజికల్ సైన్స్ ఫోరం ప్రెసిడెంట్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అకాడమీలో కొత్తగా యూ లెట్ ఎక్కి ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో సీబీఎస్ఈ క రిక్యులంలో భాగంగా కంప్యూటర్ సైన్స్‌ను ఒక పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు కోడింగ్ ఏ విధంగా చేయాలో నేర్పించామని సునీత తెలిపారు. గ్రేడ్ 1 నాలుగు దశలలో వారు తయారు చేసిన ప్రాజెక్టులను అందరి ముందు ప్రదర్శించి వాటి గురించి అందరికీ తెలియజేశారని చెప్పారు. ఉపాధ్యాయుల సహకారంతో సాంకేతిక, సృజనాత్మక ఆవిష్కరణలు, సమస్య పరిష్కార నైపుణ్యాలతో కూడిన ప్రాజెక్టులు విద్యార్థులు అందించారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### - కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో పని చేస్తున్న జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన జర్నలిస్టుల నివేశన స్థలాల పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంరదంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు తమకు కేటాయించిన ఇళ్ళస్థలాల పనుల నిలిపివేతపై శనివారం స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కలిసి విన్నవించడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గంగుల జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లి కలెక్టర్‌తో చర్చించడం జరిగింది. తమ ప్రభుత్వ హయాంలో అర్హులైన జర్నలిస్టులకు అందజేయడం జరిగిందని వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసి జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణాలు జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాము ఎల్లప్పుడూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడతానని వారికి అండగా ఉంటానని జర్నలిస్టులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## చివరి రోజు ప్రజాపాలన దరఖాస్తులు 14,735




**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో ఆఖరు రోజున ప్రజాపాలన కార్యక్రమాన్ని ఇందుర్తి గ్రామంలో తహశీల్దార్ కె. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారులతో పాటు తహశీల్దార్ యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో అభయహస్తం ఆరు గ్యారంటీల అమలు కొరకు మండలంలో చివరి రోజున ఇందుర్తి గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగిసిందని మండలంలో వివిధ గ్రామాల నుండి నేటికి 14,735 దరఖాస్తులు వచ్చాయని వీటిని ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని వారన్నారు. అదే విధంగా దరఖాస్తు స్వీకరణకు సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి నాయకులకు, అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, సిహెచ్ఓ రవీందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన బిఎంఎస్ నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాం నాయక్‌ను బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి శనివారం సింగరేణి భవన్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని కోరారు. కలిసిన వారిలో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, నాయకులు పవన్ కుమార్, పి.మాధవ నాయక్, మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, చవ్వ మహేష్ కుమార్, వై.సారంగపాణి, అప్పాని శ్రీనివాస్, తాండ్ర మొగిలి పాల్గొన్నారు.



# పెండింగ్ చలాన్లపై రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై కల్పిస్తున్న రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను గడువులోగా చెల్లించడం ద్వారా భారీ మొత్తంలో రాయితీ పొందవచ్చని చెప్పారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు సంబంధించిన చలాన్లపై 80శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని, కారు, భారీ వాహనాలపై 60శాతం రాయితీ ఉందని, ఆర్టీసీ వాహనాలపై 90శాతం రాయితీ ఉందని తెలిపారు.




పెండింగ్ చలాన్లను పేటిఎం, టిఎస్ ఆన్‌లైన్, ఈ చలాన్ లేదా మీ సేవా లాంటి ఆన్‌లైన్ సేవల ద్వారా చెల్లించవచ్చని, ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి, చలాన్లను చెల్లించకపోతే తదుపరి వాహనాల తనిఖీ సమయంలో వాహనాలు పట్టుబడితే మొత్తం జరిమానా చెల్లించాల్సి వస్తుందని, అంతేగాకుండా వాహనాలు కూడా సీజ్ చేయబడుతాయని హెచ్చరించారు. వాహనదారులు దీన్ని గమనించి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తేనేటి విందు

## - పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో శనివారం తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి పుర్మాని మంజూలలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి మంజూల లింగారెడ్డిలకు తంగళ్ళపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని ఆది శ్రీనివాస్‌కు ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేసి, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యామ్, ఉపాధ్యక్షులు సిరిపాక ప్రణయ్, సహాయ



కార్యదర్శి దుబ్బాక రాజు, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, అందే దేవేందర్, సామల గట్టు, వెంగళ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లింగారెడ్డి, మోర శ్రీకాంత్, బాలు, అనిల్ రావు, రెడ్డి శేఖర్, మధు, సాగర్, పర్శ రాములు, శ్రీనాథ్, దినేష్, రాజేష్, యాదగిరి, ప్రశాంత్‌లతోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, వైద్య శివప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# పోగొట్టుకున్న ముబైల్‌ఫోన్ అప్పగింత

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండల కేంద్రంలో ముక్క రాజశేకర్, కావేటి దేవయ్యలు గత మూడు, నాలుగు నెలల క్రితం ఇద్దరు వేర్వేరుగా ముబైల్‌ఫోన్ మిస్ అయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సెల్‌ఫోన్‌కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. పోలీసులు సిఇఐఆర్ అనే యాప్ ద్వారా ముబైల్ ఫోన్ ఆచూకి తెలుసుకొని ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సెల్‌ఫోన్ బాధితుల్ని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఫోన్లను అప్పగించారు. ఆయనతో కానిస్టేబుల్ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తమ ముబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే ఫోన్‌కు సంబంధించిన వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ఆచూకీ తెలుసుకొని తిరిగి అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి సూచించారు. ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# పభుత్వ లెక్చరర్స్ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎలిగేటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీనివాస్ (ముట్టరం కాలేజ్), ట్రెజరర్‌గా నరేష్ (గోదావరిఖని), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవేందర్ (ధర్మారం), వైస్ ప్రెసిడెంట్‌గా రామకృష్ణ (రామగుండం కళాశాల), జాయింట్ సెక్రటరీగా సిహెచ్.రమేష్ (జూలపల్లి కళాశాల), లేడీ సెక్రటరీగా గూడ అశ్విని (పెద్దపల్లి బాలికల కళాశాల), సెక్రటరీ ఆర్.శ్రావణి (రామగుండం), ఈసి మెంబర్ ఎం.వనిత (జూపల్లి కాలేజీ) ఎన్నికయ్యారు.



# ఇంటింటికి అయోధ్య అక్షింతల వితరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణ చేస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ చెరుకు మహేష్ తెలిపారు. ఇంటింటికి అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 10వ వార్డు పరిధిలో గల లక్ష్మినగర్ ఇంటి యాజమానుల సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన శోభ యాత్రలో ఆయన, కౌన్సెలర్ గాదె మాధవి పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మిక సనాతన దేశంగా భారత్ అవతరించోబోతుందని తెలిపారు. ఈ నెల 22న అయోధ్యలో నిర్మాణమవుతున్న భవ్య రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగనుందని తెలిపారు. అదే రోజు దేశ వ్యాప్తంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అక్షంతల వితరణ కార్యక్రమానికి హిందువుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రతీ ఒక్కరూ పవిత్ర అక్షంతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సహ కార్య వాహ కొంపల రాజన్న, సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టు బెజ్జంకి నరేష్, నగర సహ కార్యవాహ గోపు మోహన్, కోశాధికారి ఆశాడపు తిరుపతి, కమిటీ సభ్యులు కటికెనపల్లి రవి, గుర్రాల వీరేశం, గున్నాల శ్రీహరి, చొప్పరి నర్సయ్య, సారయ్య, సుగుణాకర్ రావు, కరుణాకర్, శేకర్, తిరుమల రావు, శ్రీనివాస్ రెడ్డి, పోషయ్య, రమేష్, రాజన్న, సత్యనారాయణ రెడ్డి, రవి, రాజమౌళి, కుమార్, సత్యనారాయణ తదితరులున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి విగ్రహ ప్రతిష్టాపన

## - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మినర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని ఆది శ్రీనివాస్, మహేందర్ రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి కృప కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంజూల, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ నిర్వహకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు మంజూరైన 80,34,309 రూపాయల కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్, ఆర్ఐలు నవీన్ రావు, సతీష్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, మహిళలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు పథకాలను అమలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ప్రజల వద్దకే ప్రజా పాలన అని అన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఆరు గ్యారెంటీలు దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, జడ్పిటిసి మంజూల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, నాగుల




సత్యనారాయణ గౌడ్, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఎంపిడిఓ లచ్చాలు, మండల కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన అధికారుల సంఘం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాం నాయక్‌ను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఆర్జీ 1 ఏరియా అధికారుల సంఘం నాయకులు శనివారం కలిశారు. సిఅండ్ఎండిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు శాలువాలు కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం సింగరేణిలో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్జీ 1 ఏరియా ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఆర్జీ 2 ఏరియా ప్రెసిడెంట్ సంపత్, అధికార సంఘం నాయకులు పూర్ణ చందర్, జక్కా రెడ్డి, ఆర్‌జికె.మూర్తి, మోహన్, పి.నర్సింహులు, రామరెడ్డి, మధుసూదన్ తదితరులున్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాము

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల అమ్ముల చేస్తున్నామని ప్రతి కుటుంబం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి శ్రీ దేవసేన జిల్లా కలెక్టర్ ముజ్మిల్‌ఖాన్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు 2500 గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు చేయూత పథకం కింద నాలుగు వేల పెన్షన్ గృహ లక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్లు అందించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామన్నారు. ఆర్ గ్యారంటీ పథకాలలో అవినీతికి ఆస్కారం లేకుండా పైరేవులకు తావు లేకుండా అర్హులైన వారికి అందుతాయన్నారు. ఐకెపి పిఎసిసి వరి కొనుగోళ్లలో కటింగ్‌ల వల్ల రైతులు మోసపోతున్నారని ఇలాంటివి జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. రైతు




భరోసా కింద పదిహేను వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,డిఆర్డిఏ పిడి శ్రీధర్,డిపిఓ చంద్రమౌళి,సర్పంచులు వెంకటేశ్వరరావు,సింధుజ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు,ఎలిగేడు సింగిల్ విండో డైరెక్టర్ రెడి,మాజీ డైరెక్టర్ తిరుమలరెడ్డి, నాయకులు సతీష్‌రెడ్డి,క్రాంతి,మూల రమేష్,పుల్లారావు, అమ్ముల శ్రీనివాస్, తిరుపతి,బూర్ల సత్యం లతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతినాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహిస్తాం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి శ్రీ దేవసేన

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించేందుకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి దేనసేన,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.శనివారం ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తుదారులతో మాట్లాడి పథకాల వివరాలు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యారంటీ పథకాలను అర్హులందరికి అమలు చేసేందుకు ప్రజల నుండి అద్భుత స్పందన వస్తుందన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను అన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఆదేశించారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం 500 గ్యాస్ సిలిండర్లు చేయూత పథకం కింద అర్హులైన మహిళలకు 2500 అందజేయడానికి సిద్ధంగా ఉందా అన్నారు. జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. నూతన రేషన్ కార్డుల కోసం కూడా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని వీటి కోసం



ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి పైరవిలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులై ఎంపిక జరుగుతుందా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, అడిషనల్ అరుణశ్రీ,డిఆర్డిఏ పిడి శ్రీధర్,డిపిఓ చంద్రమౌళిలతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 11న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 11న గురువారం ఉదయం 10.30గంటలకు రామగుండం ఎన్టీపీసి మిలినీయం హాల్‌లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పి సిఈవో శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆ ప్రకటనలో కోరారు.

**10న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు...** 10న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించచడం జరుగుతుందని, ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్పి సిఈవో శ్రీనివాస తెలిపారు.

## 800 మెగవాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ పనులను వేగవంతం చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 800 మెగవాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ పనులను వేగవంతం చేయాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి యాజమాన్యంను కోరారు. నవంబర్ 11, 2011న సింగరేణి పవర్ ప్లాంట్‌ను మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో మొదటి దశలో 600 మెగవాట్ల సామర్థ్యంతో రెండు యూనిట్లను ప్రారంభించిందని, రెండవ దశలో 800 మెగవాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచుకోవడానికి అన్ని అనువైన పరిస్థితులు కలిగి ఉన్నాయని, ప్లాంట్‌కు ఆనుకొని 127.31 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఒక ప్రత్యేక భూ భాగాన్ని దీని కోసం ఇది వరకే కేటాయించారని, పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్ట్‌కు డిసెంబర్ 18, 2019న క్లియరెన్స్ కూడా ఇచ్చిందని, కానీ ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని, ఈ ప్రక్రియ శంకుస్థాపన చేయాలని, దీని వల్ల ఇక్కడ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతోపాటు రాబోయే కాలంలో విద్యుత్ కోరతను అధిగమించవచ్చని వారు యాజమాన్యాన్ని కోరారు.



## వన్య ప్రాణుల కోసం కరెంట్ తీగలు పెడితే కఠిన చర్యలు

**వేములవాడ, ప్రభాతవార్త:** వన్య ప్రాణుల కోసం అడవీలో కరెంట్ తీగలు పెడితే కఠిన చర్యలు తప్పవని వేములవాడీ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. ఇవాళ కోనరావుపేట మండలంలో వేటగాళ్ల ఉచ్చుకు ఇద్దరు అమాయకులు బలి అయిన ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులపై శనివారం పిడి యాక్ట్ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపించామని తెలిపారు. వన్య ప్రాణులను వేటాడటం నేరమని అన్నారు. కరెంట్ తీగలు అమర్చే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని నారాయణపల్లి సర్పంచి మాడకొండల్‌రెడ్డి అన్నారు. శనివారం ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజాపాలనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచి గుడుగుల మహేందర్, రంగు శ్రీనివాస్, కార్యదర్శి సునీతలతో పాటు అధికారులు అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## ఎస్అండ్‌పిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న ఎస్అండ్‌పిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం ఎమ్మెల్యేను సింగరేణి ఆర్జీ 1 ఎస్అండ్‌పిసి ఉద్యోగులు శనివారం కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు రాగా, సానుకూలంగా నస్పందించారు. సింగరేణి యాజమాన్యంతో తప్పకుండా మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపిస్తానని, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు ఏ విధంగా అయితే అన్ని విధాలుగా సదుపాయాలు అందుతున్నాయో ఆ విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆయన వెంట నాయకులు, కార్పొరేటర్లు తదితరులున్నారు.

# మంథని వార్త

# కన్నుల పండుగగా శ్రీరాముని మహా కలష శోభయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో శ్రీరామునిని మహా కలశ శోభయాత్ర కన్నుల పండుగగా జరిగింది. మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం నుంచి శ్రీరాముని రథంను మంగళహారతులతో ఎదుర్కొని హనుమాన్ నగర్ ఆంజేయ స్వామి టెంపుల వరకు మహిళలు కోలాటంతో మహాకలష శోభయాత్రను నిర్వహించారు. తదుపరి హనుమాన్ దేవాలయం వేదపండితులు గోవర్ధనగిరి మధుసూదన చారి కలష పూజ నిర్వహించి, ఆశీర్వాదం అందించారు. దైవ సంకల్పం వలన అయోధ్యలో రామాలయం మన కళ్ల ముందే నిర్మాణం జరుగుతుందని, దేశం అంతా పండగ చేసుకోవాల్సిన విషయం ఇదని అన్నారు. బాల రాముడి వద్ద పూజ చేసిన అక్షింతలు దేశంలో ప్రతి ఇంటికి చేరవేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించి, దేశం అంతా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించి, దేశం అంతా ప్రతి ఇంటికి అక్షింతలు వితరణ కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండపెల్లి రవి, సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్, పందిర్ల శ్యాంసుందర్, గడ్డం శ్యాం, మామిడి సత్యం, నిట్టూరి జీవన్ బాబు, అయోధ్య రవి,



పైడిపల్లి రామ్మూర్తి, కొండపర్తి లింగన్న, విశ్వాష్ రూపేంద్రం, కోమల మహేష్, వెంకన్న, రమేష్, శ్రీనివాస్, రఘు, ప్రశాంత్, అంజయ్య, రమ్య యాదవ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడున్న కాంగ్రెస్

### - రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్‌కు సంబంధించి 2,02,23,432 రూపాయల విలువజేసే 202 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి ఎక్కడా కూడా నెరవేర్చలేదని, కేవలం మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని, ఇవాళ ప్రజలంతా ఈ విషయాన్ని గమనించే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని, ఇప్పటికే ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల రూపాయలకు పెంచామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, మిగిలిన నాలుగు గ్యారెంటీలను రాబోయే రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు భోజన వసతి ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

### - పట్టణంలోని 27వ వార్డులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.




ప్రజా పాలనను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 27వ వార్డులో శనివారం ప్రజా పాలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టామని అన్నారు. సమస్యలన్ని పరిష్కారం అయ్యేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని పొడగించామని అన్నారు. ప్రజలందరూ ప్రజా పాలనలో పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోలి మహేష్, కాంగ్రెస్ నాయకులు నాగుల రాము, మెండే రాజు, శ్రీధర్ తదితరులున్నారు.

## చెత్త కుప్పలను తొలగించండి


గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్ దగ్గరలోని రైల్వే అండర్ బ్రిడ్జీ రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించాలని, భవిష్యత్‌లో అక్కడ చెత్త డంప్ చేయకుండా సంబంధిత సింగరేణి ఆర్జీ 1 అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. చెత్త కుప్పలు పోయడం వల్ల రోడ్డుపై వెళ్లే వాహనదారులు, డ్యూటీలకు వెళ్లే కార్మికులు దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా రోడ్డు పక్కన తుమ్మ చెట్లు పెరిగిపోయి మూల మలుపుల వద్ద రోడ్డు నుంచి వచ్చే వారు సరిగా కనపడక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంక్రాంతి నాడు పేదలకు బట్టల పంపిణీ

### కొండేల మారుతి

మంథని - ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పలువరి సహకారంతో పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. శనివారం విద్యార్థి యువత కార్యాలయంలో పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజర్వుబ్యాంకు మాజీ అసిస్టెంట్ మేనేజర్ తాటి కళాధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సం క్రాంతి పండుగ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని దీనికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. దాతలు ముందుగా వారి పేర్లనునమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర ్భంగా రిజర్వుబ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ తాటి కళాధర్‌ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు కొండపాక సత ్య ప్రకాశ్, సామాజికవేత్త రామడుగు మారుతీరావు, తాటి బుచ్చన్నగౌడ్, గాయకుడు చినబాబు,షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ధర్మపురి ఎమ్మెల్యే

### అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వేములవాడ, ప్రభాతవార్త.




ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలోఅ ర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు అలి శంకర్ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, గోలి శ్రీనివాస్ ఉన్నారు.

# మహానీయుల మార్గంలో ధర్మ టీచర్ యూనియన్

చందుర్తి, ప్రభాతవార్త.

మహానీయుల మార్గంలో ధర్మ టీచర్ యూనియన్ నడుస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. చందుర్తి మండలంలోని మూడపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌లో ధర్మ టీచర్ యూనియన్ ఆవిర్భావ సభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ సభ సన్నాహక కమిటీ సభ్యులు సంపతి రమేష్ మాట్లాడారు. ఉపాధ్యాయులను బుద్ధుడు, పూలే, అంబేద్కర్ భావజాలంతో నడిపిస్తూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి ధర్మ టీచర్ యూనియన్ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడనుందని తెలిపారు. ఆదర్శ దంపతులైన జ్యోతి బా పూలే, సావిత్రి బాయి పూలే అక్షర ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, విద్యను ప్రజాస్వామికరించాలని, యుద్ధం చేయడానికి ఈ యూనియన్ ఆవిర్భవించబోతుందని, ఇప్పటికే ఈ ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ కమిటీ చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంత్యుత్స వాలను జనవరి 3 నుంచి 7 వరకు నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా ఈ నెల 3న బోధన్‌లో ధర్మ టీచర్ యూనియన్ ఆవిర్భావ శిలాఫలకం ప్రారంభమైందని, ముగింపు సభ నేడు ఆదివారం హైదరాబాద్‌లోని



బాగ్‌లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాణ కేంద్రంలో జరుగనుందని తెలిపారు. ఈ సంఘం బిసి, ఎస్సీ, ఎస్టీ, అగ్ర కుల ప్రజాస్వామ్య ఉపాధ్యాయులచే (డిఎఫ్‌సి) ఆవిర్భావం కానుందని, ఈ ఘట్టాన్ని అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ ఆవిర్భావ కమిటీ ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చంద్రంపేటను గ్రామపంచాయితిగా కుల సంఘాల తీర్మాణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట్‌ను గ్రామపంచాయితీగా చేయాలని చంద్రంపేట్ కుల సంఘ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుల సంఘ నాయకులు మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్‌లో వీలనం చేయక ముందు ఇంటి పర్మిషన్‌కు 20 వేల పీజు చెల్లించడం జరిగింది,వీలినం అయిన తరువాత 2లక్షల పైన రావడం జరుగుతుందని అన్నారు. ఉపాధి హమి పను ఉండేందని అన్నారు. గత ప్రభుత్వం వీలిన గ్రామ ప్రజల తీర్మాణం చేయకుండానే వీలినం చేశారని ఆరోపించారు.వార్డు అభివృద్ధికి పనులు కూడా జరగలేదని అన్నారు. ప్రభుత్వం ద్వారా వార్డు గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయాలని కోరారు.రెడ్డకుల సంఘం నాయకులు, ఏకల్వవ కుల సంఘం నాయకులు, ముదిరాజ్, యాదవ సంఘం, పద్మశాలి సంఘం, అంబేద్కర్ సంఘం, మున్నూరు కాపు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇంటి పన్ను కూడా విపరీతంగా రావడం జరుగు తుందని పనులు పోయి ట్యాక్స్‌లు ఎక్కువ కట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడ చొప్పదండి ప్రకాష్, బ్లాక్ అద్యక్షుడు సుర దేవరాజు, కొలనూరు రమాదేవి, పట్టణ ఉపాధ్యక్షుడు తడుక వెంకటేశం, మ్యాన సత్యానారయణ,కత్తెర పాక ఎల్లయ్య, నర్మెట శంకర్,కుల సంఘల నాయకులు మొగిలి నాగరాజు, పరుశురాం, అంజనేయిలు, మధు,దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చలాన్‌లపై రాయితీ ఈ నెల 10 వరకు మాత్రమే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెండింగ్ చలాన్‌లపై రాయితీ ఈ నెల 10 వరకు మాత్రమే ఉందని రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను గడువులోగా చెల్లించడం ద్వారా భారీ మొత్తంలో రాయితీ పొందవచ్చని చెప్పారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు సంబంధించిన చలాన్లపై 80శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని, కారు, భారీ వాహనాలపై 60శాతం రాయితీ ఉందని, ఆర్టీసీ వాహనాలపై 90శాతం రాయితీ ఉందని తెలిపారు. పెండింగ్ చలాన్లను పేటిఎం, టిఎస్




ఆన్‌లైన్, ఈ చలాన్ లేదా మీ సేవా లాంటి ఆన్‌లైన్ సేవల ద్వారా చెల్లించవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి, చలాన్లను చెల్లించకపోతే తదుపరి వాహనాల తనిఖీ సమయంలో వాహనాలు పట్టుబడితే మొత్తం జరిమానా చెల్లించాల్సి వస్తుందని, అంతేగాకుండా వాహనాలు కూడా సీజ్ చేయబడుతాయని హెచ్చరించారు. వాహనదారులు దీన్ని గమనించి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జమాత్ ఇ ఇస్లామి హిందూ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.




జమాత్ ఇ ఇస్లామి హిందూ కార్యకర్త సమావేశం గోదావరిఖనిలో ఎంఆర్‌కె బ్యాంకెట్ హాల్‌క్ష శనివారం ప్రొఫెసర్ డాక్టర్ ముబాషిర్ ఉజాఫర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని, అంతటా జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, జిల్లా జనాభా నిష్పత్తి ప్రకారం ముస్లింలకు రాజకీయంగా సాధికారత కల్పించాలని, 4శాతం బిసిఇ రిజర్వేషన్‌ను శాశ్వతం చేయాలని, జనాభాను పరిగణలోకి తీసుకొని మైనారిటీ బడ్జెట్‌ను పెంచాలని, సమగ్రంగా సబ్ ప్లాన్‌ను ప్రవేశ పెట్టాలని తదితర విషయాలపై మాట్లాడారు. సమావేశంలో అలీముద్దీన్, బారీ, ముజమ్మిల్ ఇర్ఫాన్, మెరాజ్ అహ్మద్, ఖాజీ ముహమ్మద్, ఇస్మాయిల్ నిజామీ తదితరులున్నారు.

# రెండు గ్రామాలలో ప్రజా పాలన అభయ హస్తం ధరఖాస్తుల స్వీకరణ

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రజా పాలన అభయ హస్తం ధరఖాస్తుల స్వీకరణ చివరి రోజున మండలంలోని రాములపల్లి, శాలపల్లి గ్రామాలలో పథకాల ఆమలుకై శనివారం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పథకాల ఆమలుకై ధరఖాస్తు చేసుకున్నారు. ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రావు, ఎంపిడివో పుల్లయ్య, తహసీల్దార్ ఎంఎ ఫారూఖ్, ఎంపివో మహేంధర్, ఎస్ఐ సతీష్, ఎఎస్ఐ సత్తయ్య, సర్పంచ్‌లు తోట గంగాభవాణి శ్రీనివాస్, తార శంకర్, ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, రాములపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఆమిరిశెట్టి మల్లారెడ్డి, దీకొండ మహేంధర్, ఎడ్ల రవీంధర్ రెడ్డి, శ్యాంసుంధర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, పుల్కం జలపతి, కట్ల శ్రీనివాస్, ఉప్పుల ఉమరాణి, నీరటి రాజేంధర్, ఆయా గ్రామాల ఉప సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.



# పాత గంజాయి కేసులలో ఏడుగురు బైండోవర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలన ప్రధాన ధ్యేయంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, మంచిర్యాల, బెల్లంపల్లి వన్‌టౌన్, చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి అక్రమ రవాణా కేసులో మంచిర్యాలకు చెందిన ఎల్పుల సాయి చందర్, బెల్లంపల్లికి చెందిన ఎస్‌కె.జమీర్, చెన్నూర్ మండలం కిస్తంపేటకు చెందిన జాడి సాయి పవన్, గోదావరిఖనికి చెందిన ఎండి.అన్వర్, గోదావరిఖనికి చెందిన గుజ్జుల సాయి తేజ, గోదావరిఖనికి చెందిన బేబుల అంజితోపాటు మరో నిందితున్ని పట్టుకొని పోలీస్ స్టేషన్లలో అప్పగించడం జరిగింది. గంజాయి కేసుల్లో నిందితులున్న ఉన్న వీరు భవిష్యత్‌లో తిరిగి తప్పు చేయకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ చేస్తున్నట్లు, మరోమారు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే జైలు శిక్ష ఎదుర్కొవాల్సి ఉంటుందని సిపి హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలి

– ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి



ముస్తాబాద్, ప్రభాతవార్త.రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, మండలానికి మంచి పేరు తీసుకు రావాలని ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. 49వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర, బాలికల కబడ్డీ పోటీలు ఈ నెల 11 నుంచి 14 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో జరుగనున్నాయి. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా బాలికల కబడ్డీ క్రీడా జట్టు కోచింగ్ క్యాంప్ మండలంలోని కెజిబివిలో శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సింగరపు తిరుపతి, జాయింట్ సెక్రటరీ బొడ్డు నారాయణ, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, పిఇటి స్వప్న, కోచ్ శ్రీనివాస్ (పిసి), సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ప్రశాంత్ యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

# నాయకుల సంతాపం

నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సిపిఎం నాయకులు జూలూరి గంగా చారి మృతి పట్ల మండల సిపిఎం, కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన పార్థీవదేహంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. మొదటి నుండి పార్టీలో పనిచేస్తూ ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న గంగాచారి మృతి పార్టీకి తీరనిలోటన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బీరవెల్లి సీతారాంరెడ్డి, వార్డు సభ్యులు లతీఫ్‌బాబు, నాయకులు అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న, రెంటాల శ్రీను, వీరబాబు, కొప్పుల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గంగాచారి మృతి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జడ్పిటిసి నాగం కుమార్

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి శనివారం వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటి పరిష్కారంకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, సర్పంచ్ న్యాత విజయ జార్జ, ఎంపిటిసి గడ్డం




రణదీర్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, మాజీ ఎంపిటిసి ముస్కు పద్మ మల్లారెడ్డి, నాయకులు లింగంపల్లి బాబు, లచ్చిరెడ్డి, న్యాత లడ్డూ తదితరులున్నారు.

# స్వతంత్ర సమర యోధులు గడ్డం తిరుపతి రెడ్డి వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్వతంత్ర సమర యోధులు గడ్డం తిరుపతి రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గడ్డం తిరుపతి రెడ్డి స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్, గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జ్, ఎంపిటిసి గడ్డం రణదీర్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్, గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జ్, ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు గడ్డం తిరుపతి రెడ్డి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత తిరుపతి రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముస్కు పద్మ మల్లారెడ్డి, నాయకులు న్యాత నవీన్, ఇసాక్, అంబాల శ్రీకాంత్, మల్యాల నర్సయ్య, గడ్డం దామోదర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్జీ1 జీఎం కు కృతజ్ఞతలు తెలిపిన ముస్త్యాల సర్పంచ్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య ఇచ్చిన వినతి పత్రానికి ఆర్జీ1 జీఎం శ్రీనివాస్ స్పందించారు.సుందిళ్ళ-ముస్త్యాల ప్రధాన రహదారి తారు రోడ్డు మధ్యలో వైట్ లైన్స్ పనులను శనివారం ప్రారంభించారు.సుందిళ్ళ-ముస్త్యాల మీదుగా మంథనికి వెళ్ళే నూతన తారు రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లకు రేడియం,వైట్ లైన్స్ వేయించాలని,అలాగే రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూడాలని ఆర్జీ1 జీఎం శ్రీనివాస్ కి గత నాలుగు రోజుల క్రితం ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య వినతి పత్రం అందించారు.తమ వినతి పత్రానికి స్పందించి వైట్ పెయింటింగ్ పనులను ప్రారంభించిన జీఎం కు సర్పంచ్ లావణ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.వైట్ లైన్స్ తో పాటు స్పీడ్ బ్రేకర్ రేడియం పనులను సైతం వేస్తామని జీఎం తెలిపినట్లు సర్పంచ్ లావణ్య తెలిపారు.

# జమ్మికుంటలో అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్, కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలో అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు శనివారం బిజెపి నాయకులు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. గణేష్ నగర్ లోని సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, మాడిశెట్టి శ్రీకాంత్, ఎంసాని సమ్మయ్య, ఉమాకర్ రెడ్డి, పింగిళి శ్రీరామ్ రెడ్డి, అవిరినేని సంపత్ రావు, చంద సంతోష్, సర్దార్ రవీందర్, రంగు ప్రశాంత్, శివ కుమార్, నివాస్, సాత్విక్, మంతెన శ్రీమన్నారాయణ, మహిళా భక్తులు మంగళహారతులతో రాముని పాటలతో పాల్గొన్నారు.

# డిజిటల్ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు..


కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మర్రిపల్లిగూడెం శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాకింగ్ సేవలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారి నర్సింహ రావు మాట్లాడుతూ మహిళలు పొదుపుల రుణాలు సకాలంలో చెల్లించాలని సంవత్సరం లోపు విధిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన వంటి భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గూగుల్ పే, పేటిఎం, ఫోన్ పే, తదితర సౌకర్యాల ద్వారా వినియోగదారులు బ్యాంక్ సేవలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి

రుదర్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని పలువురు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గడ్డం రాజవ్వ.సుమంత్ కాంతవ్వలు ఇటీవల మరణించగా ఎంపీపీ గంగం స్వరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్యలతో కలిసి వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వార్డు సమస్యలు పరిష్కరించాలని ప్రజాపాలనలో దరఖాస్తు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10వార్డు సమస్యలు పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజు శనివారం ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చిన్న బోనాల ,భూపతి నగర్, ముష్టిపల్లి వార్డు సమస్యలు పరిష్కరించాలని మున్సి పల్ లో,మాజి మంత్రి కేటిఆర్‌కు వినతి పత్రం అందజేసిన సమస్యలు పరిష్కరించ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో సమస్యల పరిష్కర కొరకు ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో వార్డు సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తు చేసుకొవడం జరిగిందని అన్నారు. వార్డులోని సమస్యలు ఉపాది హామి పథకం పునరుద్దరించాలని,ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని, రైతుల కొసం గొదం నిర్మించాలని, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికను నిర్మించాలని, అన్నారు. అధికారులు ముఖ్య మంత్రి దృష్టికి తీసుక వెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# సిఎన్‌సిఓఎ లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు

రామగిరి-ప్రభాతవార్త

ఆర్జీ3,ఏపిపి ఏరియాల లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో శనివారం స్థానిక సిఎన్‌సిఓఎ క్లబ్ నందు ఆర్జీ3 ఏరియా లేడిస్ క్లబ్ అద్యక్షురాలు ఎన్ అలివేణి సుధాకర్ రావు,జీఎం ఏపిపి కే విజయలక్ష్మి వేంకటేర్లు అద్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి కళ్యాణి ఎన్.వి.కే శ్రీనివాస్,డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ సతీమణి జీ.సునీత వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి,పూజా కార్యక్రమాలతో వేడుకలను ప్రారంభించారు.ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా సంక్రాంతి లక్ష్మి,వివిధ రకాల బొమ్మలు,భోగి మంటలు,బతుకమ్మ,సమ్మక్క సారలమ్మ జాతర,వినాయకుడు,శివుడు,సింగరేణి తల్లి నమూనాలతో పాటు వివిధ రకాల బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అందరిని ఆకట్టుకున్నాయి.వన్యప్రానులను సంరక్షించడంతో పాటు పల్లె వాతావరణం అనే వివిధ రకాల అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వమించారు.మన సాంప్రదాయాలను తెలియజేసే స్టాల్స్ విజేతలను ముఖ్య అతిథులు బహుమతులను అందజేసారు.ఈ బొమ్మల కొలువును ఆర్జీ3 జీఎం ఎన్ సుధాకర్ రావు,జీఎం ఏపిపి కే వేంకటేర్లు సందర్శించారు.



## వికసిత్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న ఆవిష్కరించారు. వికసిత్ భారత్ పేరుతో ముద్రించిన ఈ క్యాలెండర్‌ను డిండి సర్పంచితోపాటు ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, నోడల్ ఆఫీసర్,ఎఎన్ఎం రుక్సానా, సరిత, సలీతం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం తగదు

కట్టంగూర్,జనవరి 7,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజా పాలన పేరుతో ఏర్పాటు చేసిన గ్రామసభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో మారాయని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఇస్మాయిల్‌పల్లి ఉప సర్పంచి జాల ఆంజనేయులు ఆరోపించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నిర్వహించారని స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలతోనే సమావేశం నిర్వహించారన్నారు. ఉపసర్పంచి అయిన తనను, వార్డు సభ్యులందరినీ భాగస్వామ్యం చేయకుండా సర్పంచ్ ఇష్టారీతగా వ్యవహరించాలని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న గ్రామసభలను కొంతమంది నాయకులు పార్టీ సభల్లాగా వ్యవహరిస్తున్నారని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకత ఎలా ఉంటుందన్నారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు చిలుకూరు జ్యోతి, నిర్మల, అండాలు, పెంజర్ల నాగరాజు పాల్గొన్నారు.

## దుప్పట్లను పంపిణీ చేసిన ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:



హాలియా మున్సిపాలిటీ పరిధిలోమతిస్థిమితం లేని వారు, యాచకులకు దుప్పట్లను ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మందా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చలి తీవ్రత వల్ల ఇబ్బంది పడుతున్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం బాధ్యతగా ఫీలయ్యారన్నారు. మా సంపాదనలో కొంతైన పేదవారికి సహాయ సహకారాలు అందించాలనే దృఢసంకల్పంతో నిర్మించిన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజేష్, నరేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎమ్మెల్యే పలువురికి ఆదర్శం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:



నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన కుందూరు జైవీర్‌రెడ్డి తనకు ప్రభుత్వం వాహనాల కోసం మూడు స్టిక్కర్లను ఇవ్వగా వాటిని తిరిగి వాపస్ చేస్తున్నట్లు శనివారం ప్రకటించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. దీంతో వారు అయా టోల్‌గేట్లలో శాసన సభ్యుల హోదాలో ఉచితంగా వెళ్లే అవకాశం ఉన్నా సాధారణ వాహనదారుల మాదిరిగానే ఫాస్ట్‌ట్రాక్‌తో వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా గ్రామాల్లోకి వెళ్లే సందర్భంగాలో కూడా తనకు ఎలాంటి రక్షణ అవసరం లేదని పోలీస్ వారికి కూడా చెప్పినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే వినూత్న ఆలోచనతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపాలనతో ప్రజల ముంగిటకు ప్రభుత్వం

కట్టంగూర్,జనవరి 6,ప్రభాతవార్త

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు భిన్నంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటకు వచ్చి అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరిలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన శనివారం మండల పరిధిలో ఇస్మాయిల్‌పల్లిలో నిర్వహించిన గ్రామ సభలు వారు ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వెంటనే చర్యలు చేపడుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల సాయం అందించే పథకాలను ప్రారంభించిందన్నారు.ఆరోగ్యారంటీలను తక్షణమే అమలు చేసే యోచనతో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలనుంచి దరఖాస్తులను తీసుకొని సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామన్నారు. ఇలాంటి పైరవీలకు తావుకుండా అర్హతనే ప్రాతిపదికగా రాజకీయాలకతీతంగా పథకాలను అమలు చేస్తామన్నారు.





గ్రామసర్పంచి పులిగిల్ల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ(బాబు), పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహా, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య,ఎపిఎం చౌగోని వినోద్,ఎపిఒ కడియం రాంమోహన్,పంచాయతీ కార్యదర్శి సంతోష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాద లింగస్వామి,రేకల శ్రీనివాస్,జానకిరెడ్డి,మర్రి రాజరత్నం,గంజి శంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కట్టంగూర్‌లో చతుర్దశ ఏకాదశి మహాయజ్ఞం

## అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం

కట్టంగూర్, జనవరి 6,ప్రభాతవార్త

లోక కల్యాణం కోసం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో చేపట్టిన వార్షిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వతేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు చతుర్దశ (14వ) లక్ష్మీనారాయణ స్వామి ఏకాదశ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ తెలిపారు. యజ్ఞం అనంతరం అయోధ్యలో ఈనెల 22వ తేదీ శ్రీరామ మందిరం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని అయోధ్య నుంచి పంపిన శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. హోమ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముల వారి అయోధ్య అక్షింతలను స్వీకరించి నారాయణుని కృపకు



పాత్రులు కావాలని కోరారు. హోమం మీద కూర్చునేందుకు ఆసక్తి గల భక్తులు తన సంప్రదించాలని కోరారు.

**నేడు అక్షింతల పంపిణీ కార్యక్రమం :** కట్టంగూర్‌లోని లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో అయోధ్య రామున్ని అక్షింతలు పూజ కార్యక్రమం, అనంతరం అట్టి అక్షింతల పంపిణీ కార్యక్రమం కలదని, ఈకార్యక్రమంలో గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆలయకమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, కమిటీ సభ్యులు కోమటిభాస్కర్,ఇతర కమిటీ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణ చేయడం సరైన విధానం కాదు

## జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేకల భద్రాద్రి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీములకు కట్టుబడి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవకముందే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 420 అంటూ ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అధికారంలోకి వచ్చిన వారం రోజులలోనే 6 గ్యారంటీలలో రెండు స్కీములను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఈనెలలో మరో రెండు అమలు చేయడానికి శ్రీకారం చుడుతుందన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులంతా సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేస్తుందని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు మంత్రి



పదవులు దక్కడంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని సూచించారు. క్రిస్టియన్లు ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటారని స్పష్టంచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే క్రిస్టియన్లకు న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల క్రిస్టియన్లు ఎంతో విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు.

## అయోధ్యలో అన్నదానానికి 200 క్వింటాల బియ్యం అందజేసిన ఇమ్మడి

నాగారం, జనవరి 6, ప్రభాతవార్త

అయోధ్యలో ఈనెల 22 జరిగే రామ మందిరం ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టపనను పురస్కరించుకొని అయోధ్య రామయ్య సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య శనివారం అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి 200 క్వింటాళ్ల బియ్యాన్ని అందచేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా 200క్వింటాల (రూ.10లక్షల విలువగల) బియ్యాన్ని అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి అందజేయనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కోట్లమంది భక్తులు రామ మందిర ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటారని,వారికి అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం అమర్నాథ్ సేవా సమితీ సభ్యులు ఇమ్మడి సోమనర్సయ్యను శాలుశాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అమర్నాథ్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ చికోటి మధుసూదన్, నిర్వాహకులు నల్ల చంద్రం, కాశం విశ్వనాథ్ పాల్గొన్నారు.



# నేషనల్ మెడలిస్టు విద్యార్థిని సన్మానించిన కలెక్టర్



మంథని - ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో 35కేజీల విభాగంలో కరాటేలో జాతిస్థాయిలో గోల్డుమెడల్ సాధించిన మంథని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి ఆదిత్య తేజను శనివారం జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ కలెక్టర్ కార్యాలయంలో సన్మానించారు. తెలంగాణలోని నల్లగొండలో జరిగి పోటిల్లో గోల్డుమెడల్ సాధించి జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరిగిన కరాటే పోటీల్లో రాష్ట్రం నుండి పాల్గొని కాంసయ పతాకాని న్ సాధించిన ఆదిత్యతేజను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇవో మాధవి, ఎంఇవో దాసరి లక్ష్మి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, పిఇటి డాక్టర్ దొమ్మాటి రవి, ఎంఎస్ఓ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ I జిఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సింగరేణి ఆర్జీ 1 జిఎంను కలిశారు. ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన తదుపరి మొదటి సారి ఆర్జీ 1 జిఎం కార్యాలయంను సందర్శించి, జిఎం ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలోని అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 ఏరియాకు సంబంధించిన ఉద్యోగుల సంక్షేమం, పర్యావరణ తదితర అంశాలకు సంబంధించి సంస్థ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఏజంట సైదులు, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, బానోదు సైదులు, సిఎంఓఐఏ అధికారుల సంఘం అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, సర్వే అధికారులు ప్రభాకర్, ఎస్టేట్‌మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, ఇతర అధికారులున్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

- ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి హనుమనాయక్



మంథని - ప్రభాతవార్త: మంథని అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయిలోని 10 మండలాల్లో ఈనెల 6నుండి 22 వరకు అర్హులైన వారందరు ఓటరు నమోదు చేసుకోవాలని దినికోసం మూసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేయటం జరిగిందని మంథని అసెంబ్లీ సెగ్మెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి హనుమనాయక్ తెలిపారు. శనివారం 10మండలాల తాహసీల్దార్లతో బిఎల ఓలతో ఆయన టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6న మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 288 పోలింగ్ కేంద్రాల్లో ప్రతి బిఎల్‌వో ద్వార మూసాయిదా ఓటర్ల జాబితాను పబ్లికేషన్ చేయటం జరిగిందన్నారు. దీనిని ప్రతి మండలంలోని తాహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. 1-1-2024నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. మంథని నియోజకవర్గంలో 10-11-2023నాటికి తుది ఓటర్ల జాబితా ప్రకారం నియోజవర్గంలో మొత్తం 2,36,442 మంది ఓటర్లు ఉండగా దీనిలో 1,19,716మంది మహిళలు,1,16,707మంది పురుషులు, 19మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా మూసాయిదా జాబితా ప్రకారం మొత్తం 2,38,155 మంది ఉండగా దీనిలో 1,20,703మంది మహిళలు,, 1,17,434మంది పురుషులు, 18మంది ట్రాన్స్‌జెండర్ల ఓటర్లుగా నమోదు కలరని ఆయన తెలిపారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారు బిఎల్‌ఓను కాని సంబంధిత తాహసీల్దార్ కార్యాలయంలో గాని మీసేవా కార్యాయంలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఇజ్రాయెల్ దేశంలో ఉద్యోగాల ఎంపికకై ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్),తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి,శిక్షణ,కర్మాగారాలు శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ,ఇజ్రాయెల్‌లో విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక ఎన్రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది.ఇజ్రాయెల్‌లో నిర్మాణ కార్మికులు షట్టరింగ్ కార్పెంటర్‌లు,సిరామిక్ టైలింగ్,ప్లాస్టరింగ్,ఐరన్ బెండింగ్‌గా పనిచేయడానికి పెద్ద డిమాండ్ ఉంది.ఈ ఉద్యోగాలకు నెలకు రూ.1.20 లక్షల నుండి రూ.1.38 లక్షల ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయి.పైన పేర్కొన్న విదేశీ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయడానికి టామ్‌కామ్ వారు తేది 09.01.2024న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది.స్థలం : శుభమస్తు కన్వెన్షన్ హాల్ (టౌన్ హాల్ లోపల) న్యూ బస్టాండ్ దగ్గర,జగిత్యాల అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు.మరిన్ని వివరాలకు టామ్‌కామ్. తెలంగాణ. గౌట్.ఇన్ లేదా 8247838789, 9849639539,7893566493 లను సంప్రదించండి.

## ఇజ్రాయెల్ దేశంలో ఉద్యోగాల ఎంపికకై ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్),తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి,శిక్షణ,కర్మాగారాలు శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ,ఇజ్రాయెల్‌లో విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక ఎన్రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది.ఇజ్రాయెల్‌లో నిర్మాణ కార్మికులు షట్టరింగ్ కార్పెంటర్‌లు,సిరామిక్ టైలింగ్,ప్లాస్టరింగ్,ఐరన్ బెండింగ్‌గా పనిచేయడానికి పెద్ద డిమాండ్ ఉంది.ఈ ఉద్యోగాలకు నెలకు రూ.1.20 లక్షల నుండి రూ.1.38 లక్షల ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయి.పైన పేర్కొన్న విదేశీ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయడానికి టామ్‌కామ్ వారు తేది 09.01.2024న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది.స్థలం : శుభమస్తు కన్వెన్షన్ హాల్ (టౌన్ హాల్ లోపల) న్యూ బస్టాండ్ దగ్గర,జగిత్యాల అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు.మరిన్ని వివరాలకు టామ్‌కామ్. తెలంగాణ. గౌట్.ఇన్ లేదా 8247838789, 9849639539,7893566493 లను సంప్రదించండి.

## గ్రూప్స్ శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్లో గ్రూప్స్ 1,2,3,4 శిక్షణ ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగులు ఈనెల 8 నుంచి 20 వరకు ఆన్‌లైన్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.డిగ్రీ ఉత్తీర్ణులు కులం,ఆధాయం, ఆధార్‌కార్డు,పాస్ పోటోలతో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలన్నారు.ఎడ్యూకేషనల్ సర్టిఫికేట్లు ఈనెల 8వ తారీఖు నుండి 20వ తేది వరకు ఉంటుందని అన్నారు.మరిన్ని వివరాల కోసం ఫోన్‌నెంబర్ 08782268686లో బిసి స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయం ఆఫీస్ వెళ్లల్లో సంప్రదించాలని సూచించారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా టైంలెస్ వోయేజ్ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో టైంలెస్ వోయేజ్ అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. పారమిత, ఎక్స్‌ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టైంలెస్ వోయేజ్ అనే అంశం ఆధారంగా(కాలంతో పాటు సాగే జీవన ప్రయాణం) జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ బాలసుబ్రమణ్యం, జీవిత చరిత్రపై ప్రదర్శించబడిన నృత్యం, దశావతారం, అమ్మ గొప్పతనం, రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో వారి యొక్క గొప్పతనం గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు టైంలెస్ వోయేజ్ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ విద్యాసంవత్సరంలో విద్య, ఇతర కళలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులను డాక్టర్ ఈ.ప్రసాదరావు నగదు, జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదని, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రాము, రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364